# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com | ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 | E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 30-5-2023 | RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 | సంపుటి:29 | సంచిక: 225 | పేజీలు:6 | వెల: రూ.1/-


## అసోం, అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం

న్యూ ఢిల్లీ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అసోం రాష్ట్రం, అండమాన్ నికోబార్ దీవుల్లో సోమవారం భూకంపం సంభవించింది. అసోం రాష్ట్రం పరిధిలోని సోనిట్‌పూర్‌లో సోమవారం ఉదయం 8.00 గంటలకు సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4 గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది....

## కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ

హైదరాబాద్ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ ప్రమాణం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ సోమవారం ప్రకటన విడుదల చేసింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా సురేశ్ ఎన్ పటేల్ పదవీకాలం గతేడాది డిసెంబర్‌లో ముగిసింది. ఆ తర్వాత ఆయన తాత్కాలిక సీవీసీగా పని చేస్తుండగా.. ప్రస్తుతం పూర్తిస్థాయి సీవీసీగా నియమించింది. ఇవాళ రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10.30 గంటలకు ఆయన ప్రమాణం చేశారు.కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీవాస్తవ అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన 1988-బ్యాచ్ (రిటైర్డ్) ఐఏఎస్ అధికారి. గత ఏడాది జనవరి 31న కేబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి (కోఆర్డినేషన్)గా పదవీ విరమణ చేశారు. పదవీ కాలంలో ఆయన ఇండియన్ పోలీస్ సర్వీస్ సిబ్బంది-కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్రపాలిత ప్రాంతాల సాధారణ పరిపాలనకు సంబంధించిన వ్యవహారాల బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఈ పదవిలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్నారు.

## సికింద్రాబాద్ నుంచి వివిధ మార్గాల్లో ప్రత్యేక రైళ్లు..

హైదరాబాద్ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. హైదరాబాద్- రక్సోల్ (రైల్ నెం: 07051) హైదరాబాద్ నుంచి జూన్ 3, 10, 17, 24వ తేదీల్లో బయల్దేరుతుంది. రక్సోల్- సికింద్రాబాద్ (రైల్ నెం: 07052) రక్సోల్ నుంచి జూన్ 6, 13, 20, 27వ తేదీల్లో బయల్దేరుతుంది. సికింద్రాబాద్-ధనపూర్ (రైల్ నెం: 07419) సికింద్రాబాద్ నుంచి జూన్ 3, 10, 17, 24వ తేదీల్లో బయల్దేరుతుంది. ధనపూర్-సికింద్రాబాద్ (రైల్ నెం: 07420) ధనపూర్ నుంచి జూన్ 5, 12, 19,26వ తేదీల్లో బయల్దేరుతుందని అధికారులు తెలిపారు.

## ఏపీ వ్యాప్తంగా నిలిచిపోయిన భూ రిజిస్ట్రేషన్లు

అమరావతి మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ వ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యలతో ఉదయం నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. భూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల దగ్గర జనాలు పడిగాపులు గాస్తున్నారు. జూన్ 1 నుంచి భూముల విలువ పెంపు నిర్ణయంతో జనంతో భూరిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి.రిజిస్ట్రేషన్స్ ఆదాయం ఏప్రిల్ నెలలో గణనీయంగా తగ్గిపోయింది. కొత్త ఆర్థిక సంవత్సరం కావడంతో ధరలు పెరిగిపోతాయనే ఉద్దేశంతో చాలామంది అరకొరగా ఉన్న లావాదేవీలను మార్చి నెలాఖరులోనే పూర్తి చేసుకున్నారు. దీనికితోడు ఇటీవల నిర్మాణరంగంలో మెటీరియల్ ధరలన్నీ భారీగా పెరిగిపోవడంతో బిల్డర్లు ఫ్లాట్ల రేట్లను పది శాతానికి పైగా పెంచారు. గతంలో మధురవాడలో చదరపు అడుగు రూ.4 వేలకు విక్రయించిన చోట ఇప్పుడు రూ.4,500 చెబుతున్నారు. అలాగే పెందుర్తి వైపు చ.అడుగు ఇంతకు ముందు రూ.3 వేలకు లభించగా, ఇప్పుడు రూ.3,400-రూ.3,700 వరకు అమ్ముతున్నారు. అటు స్టీల్‌ప్లాంటు పరిసరాల్లోను అలాగే చ.అడుగుకు రూ.400 నుంచి రూ.600 పెంచి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లాట్ల అమ్మకాలు మందగించాయి. స్థలాలు కొనేవారు సైతం ప్రస్తుత రేట్లను చూసి వెనకడుగు వేస్తున్నారు. దాంతో స్థిరాస్తుల లావాదేవీలు తగ్గాయి. ఆ ప్రభావం ఆదాయంపై కనిపిస్తోంది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబంలో 10 మంది దుర్మరణం

మైసూరు, మే 29: కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విహారయాత్ర ఓ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారును ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని ఒకే కుటుంబానికి చెందిన 10 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కర్ణాటకలోని మైసూరు జిల్లా టీ నరిసిపూర్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

స్థానికుల ద్వారా ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. బస్సు ఢీకొట్టడంతో నుజ్జయిన కారులో చిక్కుకున్న కొందరు క్షతగాత్రులను వెలికితీసి చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు.కాగా, బళ్లారి ఏరియాకు చెందిన ఓ కుటుంబం ఇన్నోవా కారులో మైసూరు ట్రిప్‌కు బయలుదేరిందని, మార్గమధ్యలో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైందని పోలీసులు తెలిపారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలిందని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.

### నేటి కందం- నేటికి అందం

కం॥ అమలిన హిందీ జర్నలి
జము దినమున పాత్రికేయ సన్మిత్రులకున్
విమలము లగు వార్తలనిడ
కమలాక్షుం డుండ జేయు కామన శతమున్ !!



-రాధశ్రీ

(మే 30న జాతీయ హిందీ జర్నలిజం దినం..)

National Hindi Journalism Day

సెల్:9494481210

## చదువుకు తగ్గ జాబ్ లభించినప్పుడే విద్యార్థులకు గౌరవం : మంత్రి తలసాని



హైదరాబాద్, మే 29: మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివించిన తల్లిదండ్రులకు, ఎంతో కష్టపడి మీరు చదివిన చదువుకు తగిన జాబ్ లభించినప్పుడే విద్యార్థులకు, తల్లిదండ్రులకు గౌరవం, తృప్తి కలుగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని మెథడిస్ట్ ఇంజినీరింగ్ కాలేజీలో అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థుల వద్దకే వచ్చి ప్రముఖ సంస్థలు, కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే జాబ్ మేళా ఒక గొప్ప అవకాశమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చదువు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగే అవసరం లేకుండా కళాశాలల్లోనే జాబ్ మేళాలు నిర్వహించి పలు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్న అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులను మంత్రి ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 1.35 లక్షల ఉద్యోగాల భర్తీ జరగగా, మరో 90 వేల ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌లను విడుదల చేస్తుందని వివరించారు.

ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అభివృద్ధి పనుల ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు ముందుకొస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అనువైన పరిస్థితులు ఉండటం, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో పెద్ద ఎత్తున వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, లక్షలాది మందికి వాటిల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా జాబ్ మేళాకు వచ్చిన వివిధ సంస్థల ప్రతినిధులకు మంత్రి సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మినేని మధు, లోహిత్ కుమార్, అపోలో హాస్పిటల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేందర్ రెడ్డి, మెథడిస్ట్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభు, వివిధ సంస్థల ప్రతినిధులు సూర్య చంద్రారెడ్డి, రాకేశ్ రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తొమ్మిదేళ్ల విజయాలను ప్రతి ఒక్కరికీ చెప్పేలా దశాబ్ది ఉత్సవాలు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్




మహబూబ్‌నగర్, మే 29:తెలంగాణ తొమ్మిదేళ్ల విజయాలను ప్రతి ఒక్కరికీ చెప్పేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి 22 వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకువచ్చామన్నారు. తొమ్మిదేళ్లలో వివిధ అంశాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలబడి జాతీయస్థాయిలో సింహభాగాన్ని ఆక్రమించిందన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. గతంలో పాలమూరు అంటే ప్రపంచవ్యాప్తంగా వలసలకు ప్రసిద్ధి అని, అలాంటి ఈ రోజులు మహబూబ్‌నగర్‌కు వలస వస్తున్నారన్నారు. జిల్లా అన్నిరంగాల్లో ఎంతో ప్రగతిని సాధించిందని, ఉపాధితో పాటు ఉద్యోగం, వ్యవసాయం, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. గతంలో కలెక్టర్లు, పరిపాలన అంటే తెలిసేది కాదని, ఇప్పుడు కేవలంలో గంటల్లో కలెక్టర్‌ను కలిసే అవకాశం సీఎం కల్పించారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా అనేక రంగాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. 2014కు పూర్వం తెలంగాణ, 2014 తర్వాత తెలంగాణను కళ్లకు కట్టినట్టుగా ప్రజలందరికీ తెలియజేపే బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరిపై ఉందన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేసే బాధ్యత అధికారులదేనన్నారు. అందరూ హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని, బాగా పనిచేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు సన్మానించనున్నట్లు తెలిపారు. అన్ని కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, సంబంధిత శాసన సభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల సమ్మతితో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అన్నిశాఖలు ప్రగతిని నివేదికలను తయారు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను, కళాకారులను సత్కరించాలని, తెలంగాణ గిరిజన ఉత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజనులను పిలిచి సేవాలాల్ మహారాజ్, దేవాలయం మండపం గురించి తెలియజేయాలని, తెలంగాణ మంచినీళ్ల పండుగ సందర్భంగా అన్ని వాటర్ ట్యాంకుల వద్ద గతంలో నీటి కోసం మహిళలు పడిన ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై నాడు- నేడు ఫొటోలతో తెలియజేసే ప్రయత్నం చేయాలని సూచించారు.

## జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్ ప్రయోగం విజయవంతం...



నెల్లూరు మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. సోమవారం ఉదయం షార్ రాకెట్ ప్రయోగ కేంద్రంలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సరిగ్గా 10:42 గంటలకు నిప్పులు చెరుగుతూ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆపై నిర్ణీత సమయంలో ఎన్‌వీఎస్ - 01 ఉపగ్రహాన్ని రాకెట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఉపగ్రహం దేశీయ నేవిగేషన్ సేవలు అందించనుంది. జీఎస్ఎల్వీ ఎఫ్ - 12 రాకెట్ పొడవు 51.7 మీటర్లు, బరువు 420 టన్నులు. రాకెట్ ప్రయోగం సక్సెస్ అవడంతో సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో శాస్త్రవేతల సంబరాలు చేసుకుంటున్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతంపై సహచర శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డా.సోమనాథ్ అభినందించించారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని తెలిపారు. ఇది ఇస్రో సభ్యుల కృషి వల్లే సాధ్యమైందన్నారు. ఎన్‌వీఎస్ - 01 ఉపగ్రహం నిర్దేశిత కక్ష్యలోకి చేరిందని చెప్పారు. రాకెట్ ప్రయోగంలో క్రయోజనిక్ స్టేజి చాలా కీలకమైందని... ఆ స్టేజ్ కూడా సవ్యంగా సాగిందని ఇస్రో చైర్మన్ డా.సోమనాథ్ పేర్కొన్నారు.

## రూ.2 వేల నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డు అవసరం లేదు: ఢిల్లీ హైకోర్టు

న్యూ ఢిల్లీ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రూ.2 వేల నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డు అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. గుర్తింపు కార్డుల అవసరం లేకుండా రూ.2వేల నోట్లను మార్చుకోవడంపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. గుర్తింపుకార్డు, అప్లికేషన్‌లు లేకుండా ఒకేరోజు రూ.20 వేలు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అనుమతించింది.

గుర్తింపు కార్డు లేకపోతే నల్లధనం.. తెల్లధనం అవుతుందంటూ పిల్ దాఖలు చేశారు. ఢిల్లీ హైకోర్టు ఈ పిల్‌ను కొట్టివేసింది.రూ.2 వేల నోట్ల మార్పిడి మొదటి రోజైన మంగళవారమే గందరగోళంగా తయారైంది. నోట్లు మార్చడం కాకుండా బ్యాంకులు సొమ్ము డిపాజిట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేశారు. నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డులు చూపనక్కర్లేదని ఆర్‌బీఐతోపాటు ఎస్‌బీఐ ఇదివరకే స్పష్టం చేసినా.. బ్యాంకులు గుర్తింపు కార్డులు అడుగుతున్నాయని ఆక్షేపించారు. రూ.2వేల నోటును చలామణీ నుంచి ఉపసంహరిస్తున్నామని, మంగళవారం నుంచి బ్యాంకుల్లో నోట్లను మార్చుకోవాలని ఆర్బీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.

దీంతో తొలి రోజే బ్యాంకుల వద్ద జనం బారులు తీరారు. నోట్లు చెల్లవన్న ఆందోళన ఖాతాదారుల్లో ముఖ్యంగా వృద్ధుల్లో కనిపించింది. మండుటెండల్లోనూ క్యూలలో నిలబడ్డారు. మరోవైపు.. ఏటీఎంలు 2 వేల నోట్ల డిపాజిట్‌ను స్వీకరిస్తున్నా... పెట్రోలు బంకులు చాలా చోట్ల తీసుకోవడం లేదు.

### కోర్టుల జోక్యం తగదు: ఆర్‌బీఐ

ఐడీ కార్డులు చూపక్కర్లేదనడం ఏకపక్ష నిర్ణయమని.. ఇది అవినీతి నిరోధక చట్టాలకు వ్యతిరేకమని పేర్కొంటూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

దీనిపై మంగళవారం చీఫ్ జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆర్‌బీఐ తరఫున సీనియర్ న్యాయవాది పరాగ్ పి.త్రిపాఠి వాదనలు వినిపించారు. ఇది నోట్ల రద్దు కాదని.. నోట్ల మార్పిడి మాత్రమేనని.. ఇది చట్టబద్ధమైన ప్రక్రియని పేర్కొన్నారు.

ఈ వ్యవహారాల్లో కోర్టుల జోక్యం తగదని తెలిపారు. తాను 2 వేల నోట్ల ఉపసంహరణను సవాల్ చేయడం లేదని ఉపాధ్యాయ్ పేర్కొన్నారు.

## గువాహాటి ని న్యూ జల్ పాయిగుడితో కలిపే అసమ్ యొక్క తొలివందే భారత్ ఎక్స్ ప్రెస్‌కు ప్రారంభ సూచిక జెండా ను చూపెట్టిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 29:అసమ్ లో తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు ప్రారంభ సూచక ఆకుపచ్చ జెండా ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా చూపెట్టారు. ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ గువాహాటీ ని న్యూ జల్ పాయిగుడి తో కలుపుతుంది. మరి ఈ యాత్ర కు అయిదు గంటల ముప్పై నిమిషాలు పడుతుంది. ప్రధాన మంత్రి 182 రూట్ కిలో మీటర్ ల మేర కు నూతనం గా విద్యుదీకరణ జరిగిన సెక్శన్ లను కూడా దేశ ప్రజల కు అంకితం చేశారు. అసమ్ లోని లుమ్ డింగ్ లో నూతనం గా నిర్మాణం జరిగిన డిఇఎమ్ యు/ఎమ్ఇఎమ్ యు షెడ్డు ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు ఈశాన్య ప్రాంతం లో కనెక్టివిటీ పరం గా ఒక ప్రధానమైనటువంటి రోజు ఎలాగంటే మూడు అభివృద్ధి పనులు కలిసికట్టు గా పూర్తి కావడం జరిగింది అన్నారు. వాటి లో ఒకటోది, ఈశాన్య ప్రాంతం తన తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను ఈ రోజు న అందుకొంటోంది. ఈ రైలు పశ్చిమ బంగాల్ ను జోడించేటటువంటి మూడో వందే భారత్ ఎక్స్ ప్రెస్ కూడాను. రెండోది ఏమిటి అంటే అసమ్ లో మరియు మేఘాలయ లో సుమారు 425 కిలో మీటర్ ల మేర రైలు మార్గాల కు విద్యుతీకరణ ను పూర్తి చేయడమైంది. ఇక, మూడోది అసమ్ లోని లుమ్ డింగ్ లో ఒక డిఇఎమ్ యు/ఎమ్ఇఎమ్ యు షెడ్డు ను ప్రారంభించడం జరిగింది అని ప్రధాన మంత్రి వివరించారు. ఈ మహత్తరమైనటువంటి సందర్భం లో ప్రధాన మంత్రి అసమ్, మేఘాలయ, ఇంకా పశ్చిమ బంగాల్ సహా యావత్తు ఈశాన్య ప్రాంతం యొక్క పౌరుల కు అభినందనల ను తెలియ జేశారు.

అసమ్ కు మరియు పశ్చిమ బంగాల్ కు మధ్య శతాబ్దాల నుండి ఉన్న బంధాల ను గువాహాటీ-న్యూ జల్ పాయిగుడి వందే భారత్ రైలు పటిష్ట పరుస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ప్రయాణించడం లో సౌలభ్యాన్ని పెంచుతుంది; విద్యార్థుల కు అనేక ప్రయోజనాల ను అందిస్తుంది. పర్యటన మరియు వ్యాపారం.. ఈ రంగాల లో ఉత్పన్నం అయ్యే ఉద్యోగ అవకాశాల ను అధికం చేస్తుంది అని ఆయన వివరించారు. వందే భారత్ రైలు మాత కామాఖ్య ఆలయం, కాజీరంగ, మానస్ నేశనల్ పార్క్ మరియు పొడితర అభయారణ్యం లకు కనెక్టివిటీ ని అందిస్తుంది. ఇంకా, ఇది శిలాంగ్, మేఘాలయ లోని చిరపుంజి మరియు తవాంగ్ లతో పాటు అరుణాచల్ ప్రదేశ్ లోని పాసీఘాట్ లలో ప్రయాణాలను మరియు పర్యటన ను వృద్ధి చెందింప చేస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఎన్ డిఏ ప్రభుత్వం అధికారం లో 9 సంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ కాలం లో దేశం అనేక కార్యసాధనల కు సాక్షి గా నిలచింది; ఒక 'న్యూ ఇండియా' ఆవిష్కారం దిశ లో మునుపు ఎరుగని విధం గా అభివృద్ధి ని చూసింది అన్నారు. తాజా గా ప్రారంభం అయిన స్వాతంత్ర్య భారతదేశం యొక్క భవ్య దివ్య పార్లమెంటు భవనాన్ని గురించి ఆయన ప్రముఖం గా ప్రకటిస్తూ, అది భారతదేశం యొక్క వేయి సంవత్సరాల నాటి ప్రజాస్వామ్య చరిత్ర ను భారతదేశం యొక్క సమృద్ధి యుక్త భావి ప్రజాస్వామ్యం తో జోడిస్తుంది అని పేర్కొన్నారు. ఇదివరకటి ప్రభుత్వాల ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, 2014 వ సంవత్సరాని కంటే పూర్వపు కాలం లో జరిగిన కుంభకోణాలు అన్ని రికార్డుల ను బద్దలు చేశాయి. అప్పట్లో గరిష్ఠ ప్రభావాన్ని పేదలు మరియు అభివృద్ధి లో వెనుకబడిపోయిన రాష్ట్రాలు అనుభవించవలసి వచ్చింది అన్నారు. "మా ప్రభుత్వం పేదల సంక్షేమాని కి ప్రాధాన్యాన్ని కట్టబెట్టింది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన ఇళ్ళు, టాయిలెట్ లు, నల్లా నీటి కనెక్శన్ లు, విద్యుత్తు, గ్యాస్ సరఫరా కు గొట్టపు మార్గాల ఏర్పాటు, ఎఐఐఎమ్ఎస్ ను అభివృద్ధి పరచడం, మౌలిక సదుపాయాల కల్పన పరంగా రహదారుల ను, రైలు మార్గాల ను, వాయు మార్గాల ను, జల మార్గాల ను, నౌకాశ్రయాల ను అభివృద్ధి పరచడం, అలాగే మొబైల్ కనెక్టివిటీ ని గురించిన ఉదాహరణల ను పేర్కొన్నారు. ఈ లక్ష్యాల ను సాధించడం కోసం ప్రభుత్వం పూర్తి శక్తి తో పాటుపడింది అని ఆయన నొక్కి చెప్పారు. మౌలిక సదుపాయాలు అనేవి ప్రజల జీవితాల ను సులభతరం చేస్తాయి, ఉద్యోగ అవకాశాల ను కల్పిస్తాయి, మరి అలాగే అభివృద్ధి కి ఒక ప్రాతిపదిక గా మారుతాయి అన్నారు. భారతదేశం లో మౌలిక సదుపాయాల కల్పన తాలూకు వేగాన్ని గురించి ప్రపంచం అంతటా చర్చ జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన పేదల ను, వెనుకబడిన వర్గాల ను, దళితుల ను, ఆదివాసీల ను, ఇంకా సమాజం లోని నిరాదరణ కు గురి అయిన ఇతర వర్గాల వారి ని బలపరచి సాధికారిత ను కల్పిస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "మౌలిక సదుపాయాలు అనేవి ప్రతి ఒక్కరి కోసం, మరి అది ఎటువంటి వివక్ష కు తావు ఇవ్వదు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ విధమైన అభివృద్ధి సామాజిక న్యాయం, ఇంకా మతాతీత వాదం ల తాలూకు శుద్ధమైన రూపం గా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

మౌలిక సదుపాయాల కల్పన కు ఇచ్చిన ప్రోత్సాహం తాలూకు అతి పెద్ద లబ్ధిదారులు గా భారతదేం లోని తూర్పు రాష్ట్రాలు మరియు ఈశాన్య ప్రాంత రాష్ట్రాలు ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఇంతకు ముందు, ఈశాన్య ప్రాంత ప్రజానీకం దశాబ్దాల తరబడి కనీస సౌకర్యాల కైనా నోచుకోలేదు అని ఆయన అన్నారు. విద్యుత్తు, టెలిఫోన్, లేదా చక్కటి రైలు, రోడ్డు, వాయు సంధానం.. ఇవేవీ 9 సంవత్సరాల క్రితం లేని అటువంటి గ్రామాలు మరియు కుటుంబాలు చాలా వరకు ఈశాన్య ప్రాంతాల కు చెందినవే అని ఆయన అన్నారు.

ఈ ప్రాంతం లో రైలు కనెక్టివిటీ ని గురించి ఆయన ప్రస్తావించి, అది సేవా భావన తో జరిగిన పని కి ఒక ఉదాహరణ గా ఉందన్నారు. ఈశాన్య ప్రాంతం లో రైలు కనెక్టివిటీ అనేది ప్రభుత్వం యొక్క వేగాని కి, విస్తృతి కి మరియు అభిలాష కు ఒక నిదర్శనం గా ఉంది అని ఆయన అన్నారు. వలస పాలన కాలం లో సైతం అసమ్, త్రిపుర మరియు బంగాల్ లు రైలు మార్గాల తో జోడింపబడి ఉన్నాయి, అయితే వాటి ఉద్దేశ్యం ఆ ప్రాంతం లో ప్రాకృతిక వనరుల ను దోచుకోవాలనేదే అని ప్రధాన మంత్రి అన్నారు. ఏమైనా, స్వాతంత్ర్యం తరువాతి కాలం లోనూ ఆ ప్రాంతం లో రైలు మార్గాల విస్తరణ ను అలక్ష్యం చేయడమైంది. మరి చివరకు ఆ బాధ్యత 2014 వ సంవత్సరం తరువాత నుండి వర్తమాన ప్రభుత్వం భుజాల పైన పడింది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఈశాన్య రాష్ట్రాల ప్రజల సున్నితత్వానికి, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని శ్రీ మోదీ చెప్పారు. ఈ మార్పు విస్తృతంగా కనిపిస్తోందని చెప్పారు.

2014కు ముందు ఈశాన్య రాష్ట్రాల నగటు రైల్వే బడ్జెట్ రూ.2500 కోట్లు కాగా, ఈ ఏడాది నాలుగు రెట్లు పెరిగి రూ.10 వేల కోట్లకు చేరుకుందని తెలిపారు. ఇప్పుడు మణిపూర్, మిజోరం, నాగాలాండ్, మేఘాలయ, సిక్కిం రాజధానులను దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానం చేస్తున్నామని, త్వరలోనే ఈశాన్య రాష్ట్రాల్లోని అన్ని రాజధాని నగరాలను బ్రాడ్ గేజ్ నెట్వర్క్ తో అనుసంధానం చేయబోతున్నామని, ఈ ప్రాజెక్టుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. "ప్రభుత్వ అభివృద్ధి పనుల పరిమాణం , వేగం అపూర్వమైనది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు, ఈశాన్యంలో మునుపటి కంటే మూడు రెట్లు వేగంతో కొత్త రైలు మార్గాల నిర్మాణం జరుగుతోందని, రైలు మార్గాల డబ్లింగ్ మునుపటి కంటే 9 రెట్లు వేగంగా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

రైలు మార్గాల డబ్లింగ్ పనులు గత తొమ్మిదేళ్లలో ప్రారంభమయ్యాయని, వాటి పూర్తి కి ప్రభుత్వం శరవేగంగా పనిచేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈశాన్యంలోని అనేక మారుమూల ప్రాంతాలను రైల్వేలతో అనుసంధానం చేయడానికి దారితీసిన అభివృద్ధి వేగాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత నాగాలాండ్ కు రెండో రైల్వే స్టేషన్ లభించిందని తెలిపారు.

ఇప్పుడు వందే భారత్ సెమీ హైస్పీడ్ రైళ్లు, తేజస్ ఎక్స్ ప్రెస్ లు ఒకప్పుడు తక్కువ వేగంతో నడిచే నేరో గేజ్ లైన్ ఉన్న మార్గంలోనే ఇప్పుడు నడుస్తున్నాయని ప్రధాని చెప్పారు.

# వైవిధ్య భరితం గోవా సాంస్కృతిక వారసత్వం..!

(30 మే 'గోవా రాష్ట్ర అవతరణ దినం' సందర్భంగా)

భారతదేశ అరేబియన్ నైరుతి తీరప్రాంత గోవా రాష్ట్రం దక్కన్ పీఠ భూమిగా పశ్చిమ కనుమలతో వేరు చేయబడి ఉంది. 'పనాజీ' కేంద్రంగా కోంకన్ అధికారిక భాష మాట్లాడే గోవా ప్రాంతం ప్రకృతి రమణీయతలకు, బీచ్‌ల కమనీయ విందులకు ప్రసిద్ధి గాంచింది. ఉత్తరాన మహారాష్ట్ర, పశ్చిమ, దక్షిణాన కర్నాటక, పశ్చిమాన సముద్ర తీరప్రాంతంగా పర్యాటకులకు స్వర్గతుల్యంగా నిలుస్తున్నది. 15 ఆగష్టు 1947న స్వాతంత్ర్యం పొందినప్పటికీ గోవా మాత్రం పోర్చుగీస్ పాలనలోనే కొనసాగింది.

ఆపరేషన్ విజయ్‌తో విముక్తం:

450 ఏండ్ల పోర్చుగీస్ పాలన అనంతరం 19 డిసెంబర్ 1961న భారత ప్రభుత్వం నిర్వహించిన 'ఆపరేషన్ విజయ్' త్రివిధ దళాల దాడితో 36 గంటల్లోనే డమన్, డయ్యూ ద్వీపాలతో పాటు గోవా కూడా విముక్తమై కేంద్రపాలిత ప్రాంతాలుగా భారత దేశంలో అంతర్భాగం అయ్యాయి. 30 మే 1987న భారత ప్రభుత్వం గోవాకు (25వ రాష్ట్రంగా) రాష్ట్ర హోదాను ఇవ్వడంతో డయ్యూ, డమన్‌లు మాత్రం కేంద్ర పాలిత ప్రాంతాలుగానే మిగిలి పోవలసి వచ్చింది. వైశాల్యంలో అతి చిన్న రాష్ట్రంగా, జనాభాలో నాలుగవ చిన్న రాష్ట్రంగా గోవా అరేబియా సముద్ర ఒడ్డున ఉన్నది. దేశంలోనే అత్యధిక 'పర్ కాపిటా జిడిపి' ( దేశంలో 2.5 రెట్లు అధికంగా) కలిగిన రాష్ట్రంగా గోవా ఉన్నత స్థితిలో ఉంది. ఉన్నత జీవన ప్రమాణాలతో అధిక మౌళిక వసతులు కలిగిన గోవాలో 65 మైళ్ల తీరప్రాంతంతో పాటు అందమైన బీచ్‌లు, విదేశీ పర్యాటకులకు స్వర్గతుల్యంగా ప్రసిద్ధిగాంచింది.

## మతసామరస్యానికి ప్రతీక:

కోంకన్ ప్రాంతంగా పిలువబడే గోవా రాష్ట్రం 30 మే 1987 నుంచి 'రాష్ట్ర అవతరణ దినోత్సవాలను' ఘనంగా నిర్వహించు జరుగుతున్నది. గోవా ప్రాంతంలో జువారీ, మండోవి, తెరెకోల్, చపోర, గల్గిబాగ్, కుంబర్జువా కెనాల్, తల్పోన, సాల్ అనబడే ఏడు నదులు ప్రవహిస్తున్నాయి. అతి పెద్ద పట్టణంగా వాస్కోడెగామ ఉండగా గోవా రాష్ట్రం రెండు జిల్లాలుగా విస్తరించింది. గోవా రాష్ట్ర జనాభా 15.22 లక్షలు ఉంటుంది. హిందువులు, క్రిస్టియన్లు అధికంగా ఉన్న గోవాలో ముస్లిమ్‌లు, సిక్కులు, జైనులు కూడా కొద్ది జనాభా ఉంది. కోంకణి, మరాటీ, ఆంగ్ల భాష అధికంగా మాట్లాడే గోవాలో వ్యవసాయం ప్రధాన జీవనోపాధిగా దూసుకెలుతున్నది. ఖనిజ సంపద అధికంగా ఉన్న గోవాలో పారిశ్రామిక ప్రగతి కూడా చెప్పుకోదగినదే.

## వైవిధ్య భరితం సాంస్కృతిక వారసత్వం:

కొబ్బరి తోటల నీడన బీచ్‌లు, స్వర్ణమయ ఇసుక తిన్నెలు, ఆకు పచ్చ పరిసరాలు, వైవిధ్య భరిత సాంస్కృతిక వారసత్వ విలక్షణతలు, అద్భుత పురాతన చర్చిలు, దేవాలయాలు, కోటలు, పోర్చిగీస్ కళానైపుణ్య స్మారక కట్టడాలు, తూర్పు-పడమరల సాంస్కృతిక మేలుకలయికలతో గోవా ప్రముఖ రాష్ట్రంగా, 'వరల్డ్ హెరిటేజ్ సైట్'గా కూడా గుర్తించబడి దేశ విదేశీ పర్యాటకులను ఆకర్శిస్తున్నది. 'పర్యాటకుల సర్గం'గా కొనియాడబడే గోవా ప్రత్యేకతల్ని ఆస్వాదిస్తూ, ఆధునికత పేరున సాంస్కృతిక విధ్వంసం, వారసత్వ సంపదకు విఘాతం కలుగకుండ కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ప్రామాణీకరణలో సుస్థిరతలో వినియోగదార్ల భాగస్వామ్యం పెంచడానికి ఐఎస్‌వో సభ్య దేశాల నిర్ణయం

న్యూఢిల్లీ, మే 29:'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' (బీఐఎస్) ఆధ్వర్యంలో, 23-26 మే 2023 వరకు నాలుగు రోజుల పాటు జరిగిన 44వ ఐఎస్‌వో కొపోల్కో సదస్సు 26.05.2023న దిల్లీలో ముగిసింది. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాలు, ఆహారం ఽ ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి నిధి ఖరే కీలక ప్రసంగంతో ఈ సదస్సు ముగిసింది. బీఐఎస్ అదనపు డైరెక్టర్ జనరల్ మమత ఉపాధ్యాయ్ లాల్, కోలోపో్క చైర్ పర్సన్ సాడీ డైంటన్, ఇతర సీనియర్ అధికారులు, ఐఎస్‌వో సభ్య దేశాల ప్రతినిధులు, బీఐఎస్ సీనియర్ అధికారులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

''ఇటీవలి సంవత్సరాల్లో వినియోగదార్ల భద్రత విషయంలో మనం గణనీయమైన అభివృద్ధిని సాధించాం. సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సాయపడే బలమైన వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు వచ్చాయి. స్థిరత్వ ప్రమాణాలకు తగ్గట్లుగా తమ ఉత్పత్తులు ఉండేలా తయారీదార్లు నిర్ధరించుకోవాలి, ఈ-వ్యర్థాలను తగ్గించే ప్రక్రియలో వారు కూడా భాగస్వాములు కావచ్చు" అని శ్రీమతి నిధి ఖరే తన ప్రసంగంలో చెప్పారు.

బీఐఎస్ కార్యకలాపాలు, కార్యక్రమాల గురించి మమత ఉపాధ్యాయ్ లాల్ ప్రధానంగా చెప్పారు. "ప్రామాణీకరణలో వినియోగదార్ల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో మనక్ మంథన్, క్వాలిటీ కనెక్ట్ వంటి అనేక రకాల కార్యక్రమాలను బీఐఎస్ చేపట్టింది'' అని వెల్లడించారు.

వినియోగదార్లకు భద్రత కల్పించే ప్రమాణాల విలువను గుర్తించేలా వినియోగదార్లలో అవగాహన పెంచడం, వాస్తవిక సమస్యలను పరిష్కరించే విశ్వసనీయమైన ఽ దృఢమైన ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో వినియోగదార్లను పాల్గొనేలా చేయడం కోసం సభ్య దేశాలు చేస్తున్న ప్రయత్నాలు, నిబద్ధతను శ్రీమతి సాడీ డైన్టన్ ప్రశంసించారు. ప్రజలు, వినియోగదార్లకు కలిగే హానిని తగ్గించేలా ఉత్పత్తి సంస్థల కోసం ఆరోగ్యకరమైన తయారీ విధానాలు రూపొందించడం ద్వారా సభ్య దేశాలు చేస్తున్న కృషిని అభినందించారు.

ప్లీనరీకి హాజరైన ఐఎస్‌వో అధికారులు 44వ కోపోల్కో సదస్సు విజయవంతంగా ముగిసిందని, సుస్థిర భవిష్యత్తు దిశగా వినియోగదార్లకు సాధికారత కల్పించే లక్ష్యాలను విజయవంతంగా సాధించిందని వెల్లడించారు. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో వినియోగదార్లు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి లోతైన చర్చలు, జాతీయ ఽ అంతర్జాతీయ అనుభవాల మార్పిడి జరిగిందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రమాణాల కార్యక్రమంలో చేర్చడానికి, ప్రమాణాలు ఽ విధానాల రూపకల్పన వల్ల జరిగే వాతావరణ మార్పుల వల్ల ఎక్కువగా ప్రభావితమయ్యే వాటాదార్ల అభిప్రాయాలు ప్రతిబింబించేలా ఐఎస్‌వో తన నిబద్ధతను చాటుకుందని అధికారులు చెప్పారు. సదస్సు విజయవంతం పట్ల ఐఎస్‌వో సచివాలయం హర్షం వ్యక్తం చేసింది. "ఐఎస్‌వో/కోపోల్కో 44వ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చినందుకు, సమాజంలో ఽఆర్థిక వ్యవస్థలో ఒక కీలక భాగస్వామిగా వినియోగదార్ల ప్రాముఖ్యతను సమర్థించినందుకు, భారత ప్రభుత్వం ఆతిథ్యం క్ష మద్దతు పట్ల బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, భారత ప్రభుత్వానికి ఐఎస్‌వో తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 మంది సభ్యులు, అనుసంధాన సంస్థల ప్రతినిధులు, 21 భారతీయ వినియోగదార్ల సంఘాలను వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో కలుసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాం" అని ఆ ప్రకటించింది.

'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌వో) కమిటీ ఆన్ కన్స్యూమర్ పాలసీ' (కోపోల్కో) సదస్సు వినియోగదార్ల భద్రతకు సంబంధించిన బహుపాక్షిక ప్రధాన వార్షిక కార్యక్రమం. ఐఎస్‌వోలో 168 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ప్రామాణీకరణ ప్రక్రియను బలోపేతం చేయడానికి, ప్రపంచ వినియోగదార్ల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వాటాదార్ల సంఘాలు, కమిటీలతో కీలక సమావేశాలు నిర్వహిస్తుంది. ప్రజా కేంద్రీకృత విధానం, వినియోగదార్ల భాగస్వామ్యం కోసం సవాళ్లు, మంచి ఉత్పత్తి పద్ధతులు వంటి అంశాలు; సుస్థిర భవిష్యత్తు కోసం వినియోగదార్లకు సాధికారత; వినియోగదారు భద్రత, చట్టపరమైన విధానాలు వంటివి ఈ ఏడాది సదస్సును అతి ముఖ్యమైనదిగా మార్చాయి. ఈ సమావేశంలో ప్రపంచ దేశాల మంత్రులు, ప్రముఖుల ప్రసంగాలు, వర్క్‌షాప్‌లు కూడా ఉన్నాయి.

1947లో ఐఎస్‌వో ప్రారంభమైంది. ఆ సంస్థ వ్యవస్థాపక సభ్య దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రజా జీవితాలను సులభతరం, సురక్షితం, మెరుగైనదిగా చేయాలనే ఐఎస్‌వో లక్ష్యాన్ని కొనసాగించడంలో తొలి నుంచీ భారతదేశాన్ని చాలా ముఖ్యమైన భాగస్వామిగా ఐఎస్‌వో పరిగణిస్తుంది.

వినియోగదార్లకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు, వర్క్‌షాప్‌లు, ముఖాముఖి కార్యక్రమాలు కూడా ఈ సదస్సులో జరిగాయి. వర్క్‌షాప్‌ల కోసం వివిధ దేశాల ప్రతినిధులతో బృందాలు ఏర్పాటు చేశారు. వాళ్లంతా తమ అభిప్రాయాలు, సమాచారం, అనుభవాలు వంటివి పరస్పరం వ్యక్తం చేశారు.

నాలుగు రోజుల సదస్సులో, భారత ప్రభుత్వం ఽ భారత వ్యాపార రంగ ప్రముఖులు మాత్రమే కాకుండా ప్రముఖ అంతర్జాతీయ ప్రతినిధి బృందాలు కూడా పాల్గొన్నాయి. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో, కేంద్ర వినియోగదార్ల వ్యవహారాలు, ఆహారం ఽ ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్ అంతర్జాతీయ ప్రతినిధులు, అంతర్జాతీయ ఽ జాతీయ వినియోగదారు సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ శాఖ సహాయ మంత్రులు శ్రీ అశ్విని కుమార్ చౌబే, సాధ్వి నిరంజన్ జ్యోతి, కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్, కోపోల్కో చైర్ పర్సన్ సాడీ డైంటన్, ఐఎస్‌వో సెక్రటరీ జనరల్ సెర్గియో ముజికా, ఐఎస్‌వో ఉన్నతాధికారులు, వివిధ దేశాల ప్రమాణాల సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# ఐపిఈఎఫ్ పిల్లర్-ఎఎ (సరఫరా గొలుసులు) టెక్స్ట్-ఆధారిత చర్చలకు విజయవంతమైన మరియు గణనీయమైన ముగింపు

న్యూఢిల్లీ, మే 29:నిన్న జరిగిన ఇండో పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రాస్పిరిటీ (ఐపిఈఎఫ్) రెండవ మంత్రివర్గ సమావేశానికి డెట్రాయిట్‌లో యుఎస్ ఆతిథ్యం ఇచ్చింది. కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ వర్చువల్‌గా ఈ మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్నారు.

ఐపిఈఎఫ్‌ని యూఎస్ఏ మరియు ఇండో పసిఫిక్ ప్రాంతంలోని ఇతర భాగస్వామ్య దేశాలు సంయుక్తంగా మే 23, 2022న టోక్యోలో ప్రారంభించాయి. ఐపిఈఎఫ్‌లో ఆస్ట్రేలియా, బ్రూనై, ఫిజి, ఇండియా, ఇండోనేషియా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, వియత్నాం,యూఎస్ఏతో సహా 14 భాగస్వామ్య దేశాలకు సభ్యత్వం ఉంది. ఈ ప్రాంతంలో వృద్ధి, శాంతి మరియు శ్రేయస్సును ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భాగస్వామ్య దేశాల మధ్య ఆర్థిక బంధాన్ని బలోపేతం చేయడానికి ఇది ప్రయత్నిస్తుంది.

ఫ్రేమ్‌వర్క్ వాణిజ్యానికి సంబంధించిన నాలుగు స్తంభాల చుట్టూ నిర్మించబడింది (పిల్లర్ ఎ); సరఫరా గొలుసులు (పిల్లర్ ఎఎ); క్లీన్ ఎకానమీ (పిల్లర్ ఎఎఎ); మరియు ఫెయిర్ ఎకానమీ (పిల్లర్ ఎఎ). పిల్లర్-ఎలో పరిశీలక హోదాను కలిగి ఉండగా భారతదేశం ఐపిఈఎఫ్ పిల్లర్స్ ఎఎ నుండి ఎఎ వరకు చేరింది.

ఈ మంత్రివర్గ సమావేశంలో, సరఫరా గొలుసు (పిల్లర్-ఎఎ) కింద చర్చలు గణనీయంగా ముగిశాయి; ఇతర ఐపిఈఎఫ్ పిల్లర్ల క్రింద మంచి పురోగతి నివేదించబడింది. సంబంధిత ఐపిఈఎఫ్ పిల్లర్లలో ప్రతి (క్రింద ఉన్న లింక్) టెక్స్ట్-ఆధారిత చర్చలకు సంబంధించిన పరిణామాలపై నవీకరణను అందించడానికి మంత్రివర్గ సమావేశం ముగింపులో పిల్లర్ల వారీగా ప్రెస్ స్టేట్‌మెంట్ జారీ చేయబడింది.

సప్లై చెయిన్స్ (పిల్లర్-ఎఎ) కింద ఐపిఈఎఫ్ భాగస్వామ్య దేశాలు వీటిని కోరుతున్నాయి: సంక్షోభ ప్రతిస్పందన చర్యల ద్వారా మరింత స్థితిస్థాపకంగా పటిష్టంగా మరియు చక్కగా సమీకృతం చేయబడ్డ సరఫరా గొలుసులు, వ్యాపార కొనసాగింపును మెరుగ్గా నిర్ధారించడానికి మరియు లాజిస్టిక్స్ మరియు కనెక్టివిటీని మెరుగుపరచడానికి అంతరాయాలను తగ్గించడానికి సహకారం; ముఖ్యంగా క్లిష్టమైన రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం మరియు కీలక వస్తువుల ఉత్పత్తి; మరియు అవసరమైన నైపుణ్యం మరియు రీస్కిల్లింగ్ ద్వారా కార్మికుల పాత్ర మెరుగుదల, మరియు ఐపిఈఎఫ్ అంతటా నైపుణ్యాల ఆధారాల ఫ్రేమ్‌వర్క్‌ల పోలికను పెంచడం వంటివి. ఈ పిల్లర్ క్రింద తన జోక్యం సందర్భంగా శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఐపిఈఎఫ్‌లో ఆర్థిక వ్యవస్థలు మరియు సరఫరా/విలువ గొలుసుల యొక్క లోతైన ఏకీకరణను ప్రోత్సహించగల వేగవంతమైన చర్చల మరియు పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాన్ని అందించడంలో చర్చల బృందాలను అభినందించారు మరియు ఈ ఒప్పందంలో భాగంగా గుర్తించబడిన ఆధారిత సహకార మరియు సహకార అంశాలు త్వరితగతిన అమలు చేయాలని కోరారు.

క్లీన్ ఎకానమీ (పిల్లర్-ఎఎఎ) కింద ఐపిఈఎఫ్ భాగస్వాములు పరిశోధన, అభివృద్ధి, వాణిజ్యీకరణ, లభ్యత, ప్రాప్యత మరియు స్వచ్ఛమైన ఇంధనం మరియు వాతావరణ అనుకూల సాంకేతికతల విస్తరణపై సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడం మరియు ఈ ప్రాంతంలో వాతావరణ సంబంధిత ప్రాజెక్టులకు పెట్టుబడిని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంకా, ఆసక్తి ఉన్న ఐపిఈఎఫ్ భాగస్వాములు ఈ ప్రాంతంలో పునరుత్పాదక మరియు తక్కువ కార్బన్ హైడ్రోజన్ మరియు దాని ఉత్పన్నాల విస్తృత విస్తరణను ప్రోత్సహించడానికి ప్రాంతీయ హైడ్రోజన్ చొరవను ప్రవేశపెడుతున్నారు. ఈ పిల్లర్ క్రింద తన జోక్యం సందర్భంగా శ్రీ గోయల్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో కూడిన దీర్ఘకాలిక వాతావరణ ఫైనాన్స్‌ను సమీకరించడం మరియు స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతలకు మెరుగైన ప్రాప్యత వంటి కార్యాచరణ-ఆధారిత అంశాలపై కేంద్రీకృతమై ఉండాలని భారతదేశం కోరుకుంటుందని హైలైట్ చేశారు.

ఫెయిర్ ఎకానమీ (పిల్లర్-ఎఎ) కింద ఐపిఈఎఫ్ భాగస్వాములు ఐపిఈఎఫ్ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యం,వ్యాపారంమరియు పెట్టుబడిని పెంచడానికి సమర్థవంతమైన అవినీతి నిరోధక మరియు పన్ను చర్యల అమలును బలోపేతం చేసే ఒప్పందం యొక్క టెక్స్ట్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ పిల్లర్ క్రింద తన జోక్యం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవినీతి రహిత పరిపాలనను అందించడానికి భారతదేశ శాసన మరియు పరిపాలనా చట్రాన్ని మెరుగుపరచడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డైనమిక్ నాయకత్వంలో భారతదేశం తీసుకున్న బలమైన చర్యలను ఎత్తిచూపారు మరియు ఎన్ఎస్‌సిఏసి మరియు ఎఫ్ఏటిఎఫ్ ప్రమాణాల అమలులో భారతదేశం నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# ఆర్టీసీ బస్సు, కారు ఢీ -నలుగురి దుర్మరణం

అమరావతి, మే 29:జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న ఘటనలో నలుగురు మృతిచెందగా.. మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం సమీపంలోని హైవేపై ఆదివారం రాత్రి 10.15 సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి హిందూపురం వెళ్తున్న ఆర్టీ బస్సు వినుకొండ వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సాయి(26), పిల్లి శ్రీనివాస్(23), చంద్రశేఖర్ (25) అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు క్షతగాత్రులను హైవే అంబులెన్స్, 108లో వినుకొండకు తరలించారు. మార్గంమధ్యలో శకంర్ (24) మృతిచెందాడు. అనంతపురంలో ఒక పెళ్లి మండపం డెకరేషన్ కోసం వెళ్లి విజయవాడ వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు ఎస్సై జీవీ సైదులు తెలిపారు

# టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగాన్ మూడవసారి ఎన్నిక

టర్కీ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్;: టర్కీ దేశంలో తాజాగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎర్డోగాన్ మూడవసారి ఎన్నికయ్యారు. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తిరిగి ఎన్నికల్లో గెలుపొందారు. టర్కీ దేశంలో అధిక ద్రవ్యోల్బణం,భారీ భూకంపం తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడవ దశాబ్దానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారుఎర్డోగాన్ నాటో కూటమిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఎర్డోగాన్‌కు 52శాతం ఓట్లు వచ్చాయి. అతని ప్రత్యర్థి కెమల్ కిలిక్‌డరోగ్లుకి 48శాతం ఓట్లు వచ్చాయి. టర్కీ ఎలక్టోరల్ బోర్డ్ అధిపతి ఎర్డోగాన్ విజయాన్ని ధృవీకరించారు.

టర్కీకి చెందిన ఎర్డోగాన్ ఒపీనియన్ పోల్స్‌ను కాదని కీలకమైన అధ్యక్ష ఎన్నికల రేసులో ముందంజలో ఉన్నారు.మరో ఐదేళ్లపాటు అధ్యక్ష పదవిని తనకు అప్పగించినందుకు ఎర్డోగాన్ దేశానికి ధన్యవాదాలు తెలిపారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఇస్తాంబుల్‌లోని తన ఇంటి వెలుపల ప్రచార బస్సులో మద్దతుదారులతో మాట్లాడారు. తాను 21 సంవత్సరాలుగా మీ నమ్మకానికి అర్హుడినని ఎర్డోగాన్ చెప్పారు.ఎర్డోగాన్ మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి టర్కీ అధికార పార్టీ జెండాలను ఊపుతూ, కారు హారన్లు మోగిస్తూ, ఆయన పేరును జపిస్తూ సంబరాలు చేసుకున్నారు.

# డ్రైనేజీతో జీవనోపాధి కోల్పోయాం. .. స్పందనలో గిరిజనుల మొర

అమరావతి, మే 29:) కృష్ణపట్నం బైపాస్ రోడ్డు మార్గంలో చలివేంద్రం గ్రామ సమీపాన ఏటి కాలువ లో డ్రైనేజీ కలుస్తూ ఉండడం వల్ల మత్స్యసంపద ను కోల్పోతున్నామని దీని మూలంగా జీవనోపాధి లేకుండా ఉందని ముత్తుకూరు గ్రామపంచాయతీ చలివేంద్రం గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో రెవిన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. సుమారు 50 మంది గిరిజన కుటుంబాలు సంతకాలతో కూడిన అర్జీని ఇచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. చేపలు, రొయ్యలు కాలువలో లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేపలు, రొయ్యలు దొరికే కాలువలో డ్రైనేజీ రావడం ఏమిటని వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు.

సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లి కండలేరు క్రీకు లో మత్స్య సంపదను పట్టుకునేందుకు వీలు లేకుండా దారి మూసి వేస్తున్నారని వెంటనే పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని గిరిజనులు కోరారు.

ఇప్పటివరకు జీవనం కోల్పోయామని వెంటనే ప్యాకేజీ వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని గిరిజనులు అధికారులను విన్నవించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని డిప్యూటీ తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్లమెంటులో పేదవాళ్లకు నిజమైన న్యాయం జరగాలి

న్యూ డిల్లీ మే 27 (ఎక్స్ ప్రెస్ న్యూ న్);నూతనంగా ప్రారంభమవుతున్న భారత దేశ పార్లమెంటులో పేదవాళ్లకు నిజమైన న్యాయం జరగాలంటూ ఆకాంక్షిస్తూ రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సామాన్య ప్రయాణికులతో కలిసి మెట్రో రైల్లో ప్రయాణం చేసారు.

అయన వెంట జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షురాలు పద్మ లతా తదితరులు

# పాట్నా వేదికగా విపక్షాల భారీ సమావేశం.. !



న్యూఢిల్లీ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ''ప్రతిపక్షాల ఐక్య కూటమి'' ఏర్పాటుకు కసరత్తు ముమ్మరమవుతోంది. పాట్నా వేదకగా జనవరి 12న విపక్షాల భారీ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహరచన జరుగనుంది. 18కి పైగా భావసారూప్యత కలిగిన పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సన్నాహక సమావేశమని, విపక్ష పార్టీల ప్రధాన సమావేశం ఆ తరువాత జరుగుతుందని విపక్ష పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత తెలిపారు.లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని సమర్థవంతంగా ఎదుర్కొనే విపక్ష పార్టీలతో 'ఐక్య కూటమి' ఏర్పాటు కోసం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. విపక్ష పార్టీలు, నేతలను కలుసుకుంటున్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహల్ గాంధీ, మమతాబెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల ప్రముఖులను ఇప్పటికే ఆయన కలుసుకున్నారు. నితీష్ కుమార్ ప్రతిపాదించిన ''వన్-ఆన్-వన్'' వ్యూహానికి మమతా బెనర్జీ సైతం సుముఖత వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా ప్రకారం ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీలు బీజేపీతో నేరుగా తలబడతాయి. బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖీ తలపడే 200కు పైగా సీట్లలో కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలు బలపరుస్తాయి.

# తిరుపతి జిల్లాలో గాలివాన బీభత్సం.. కూలిన భారీ చెట్లు, ఇళ్లు



తిరుపతి, మే 29:చిత్తూరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షంతో రైతులకు జిల్లా ప్రజానీకానికి తీవ్ర నష్టం కలిగించింది. ఆదివారం మధ్యాహ్నం 100 కిలోమీటర్ల వేగంతో ఈదుర గాలులతో వర్షం కురిసింది. ఈదుర గాలుల వల్ల భారీ చెట్లు కూలాయి. చిత్తూరు. తిరుపతి నగరాలలో వడగళ్ళవాన పడింది. చిత్తూరు. తిరుపతి నగరంలోని భారీ హోరి&ధంగ్‌లు కూలిపోయాయి. చిత్తూరులో 45 నిమిషాల పాటు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైయ్యాయి. వేలూరు రోడ్డులో వున్న విశాల మార్ట్ సమీపంలో గాలి వానకు విద్యుత్ వైర్లు తెగిపడి భారీ హోర్డింగ్‌లపై పడ్డాయి. సాయంత్రం 4గంటల నుంచి 3గంటల పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తిరిగి రాత్రి 7గంటలకు కరెంట్ సరఫరా చేశారు. అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. తిరుపతి నగరంతో పాటు ఓటేరు, కొరమేనుగుంట, తిరుపతి రూరల్, దేవుడు కాలనీతో పాటు మరికొన్ని లోతట్టు ప్రాంతాల్లో ఈదురు గాలుల వల్ల ఇళ్ళకు వున్న సిమెంట్ రేకులు లేచిపోయాయి. తిరుపతి రెండు ఇళ్లు కూలిపోగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఏది ఏమైనా ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురియడంతో ప్రజలు భయాందోళనలకు గురైయ్యారు. కొరమేనుగుంట ప్రాంతంలో గాలివాన భీభత్సవానికి 20కిపైగా రేకుల ఇళ్ళు కూలిపోయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు నిరాశయులై రోడ్డున పడ్డారు.

ఈదుర గాలులతో కూడిన అకాల వర్షం కురియడంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. చిత్తూరు. తిరుపతి నగరాలతో పాటు అక్కడక్కడ భారీ చెట్లు నెలకొరిగాయి. ప్రాణనష్టం ఎక్కడా సంబవించలేదు.

# అక్రమంగా జెండర్ టెస్ట్.. 18 మంది అరెస్టు..



వరంగల్, మే 29: అక్రమంగా జెండర్ టెస్ట్ చేస్తున్న 18మందిని అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వరంగల్‌లోని పలు ప్రయివేటు ఆస్పత్రుల్లో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయని, ఆయా ఆస్పత్రులపై పోలీసులకు పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో ఆయా ఆస్పత్రులపై నిఘా పెట్టి.. లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న 18 మందిని అరెస్టు చేసినట్లు సీపీ రంగనాథ్ పేర్కొన్నారు. వీరి నుంచి 18 సెల్‌ఫోన్లు, రూ.73 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న లోటస్ ఆస్పత్రి యజమాని, వైద్యులను అరెస్టు చేశామని సీపీ పేర్కొన్నారు. నర్సంపేట కేంద్రంగా పెద్ద ఎత్తున దందా జరగుతోందన్నారు. ఆయుర్వేద వైద్యులు కూడా గర్భస్రావాలు చేస్తున్నారని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వైద్యులు, సిబ్బంది అందరినీ పట్టుకుంటామని స్పష్టం చేశారు. గర్భస్రావాల కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 30 వేలు వసూలు చేస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందని సీపీ పేర్కొన్నారు. త్వరలోనే వైద్య శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# పరిశ్రమల సమస్యలను అర్థం చేసుకోవడానికి & తమ విధానాల పట్ల అవగాహనను పెంచేందుకు హైదరాబాదులో పరిశ్రమలతో సమావేశాన్ని నిర్వహించిన డిఆర్‌డిఒ

న్యూఢిల్లీ, మే 29:పరిశ్రమలతో చర్చ, మేథోమథన సెషన్‌ను మే 27, 2023న హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సిఐ)లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) నిర్వహించింది. ఎంఎస్‌ఎంఇలు ఒ స్టార్టప్‌లు సహా అన్ని రక్షణకు సంబంధించిన పరిశ్రమలను ఒక వేదికపైకి తెచ్చి వారి ఆందోళనలను అవగాహన చేసుకోవడమే కాక డిఆర్‌డిఒ చేపట్టిన పలు పరిశ్రమ అనుకూల చొరవలు, విధానాల గురించి పెంచడం ఈ ఒకరోజు సమావేశ లక్ష్యం. ఈ కార్యక్రమంలో 180కి పైగా పరిశ్రమలు పాల్గొనాయి. రక్షణ పరిశోధనఒ అభివృద్ధి విభాగం కార్యదర్శి, డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ వి. సమీర్ కామత్ చింతన్ పేరుతో జరిగిన బహిరంగ మేథోమథన సదస్సుకు అధ్యక్షత వహించారు. భారత్‌ను నికర రక్షణ ఎగుమతిదారుగా చేసేందుకు వారి సామర్థ్యాలను నిర్మించుకోవడంలో మార్గదర్శి పాత్ర వహిస్తూనే, సాధ్యమైనంత మద్దతును డిఆర్‌డిఒ అందిస్తుందని ఆయన పరిశ్రమలకు హామీ ఇచ్చారు. భారతీయ రక్షణ ఉత్పత్తి రంగం పూర్తి స్వయం సమృద్ధిని సాధించేందుకు ఇస్తున్న ప్రోత్సాహానికి మరింత బలాన్ని ఇచ్చేందుకు క్రమం తప్పకుండా ఇటువంటి చొరవలను చేపట్టవలసిన అవసరాన్ని డిఆర్‌డిఒ చైర్మన్ నొక్కి చెప్పారు.

డైరెక్టొరేట్ ఆఫ్ ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ ఒ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ (డిఐఐటిఎం) డైరెక్టర్ శ్రీ అరుణ్ చౌదరి మాట్లాడుతూ భారతీయ పరిశ్రమలకు మద్దతును ఇచ్చే వివిధ డిఆర్‌డిఓ చొరవలు, విధానాల పై సంక్షిప్త వివరణను ఇచ్చారు. పరిశ్రమలకు డిఆర్‌డిఒ సాంకేతిక బదిలీ ప్రక్రియను వివరిస్తూ, విధాన ముఖ్యలక్షణాలను పట్టి చూపారు. అభివృద్ధి ఒ ఉత్పత్తి భాగస్వాములుగా పరిశ్రమల ఎంపిక ప్రక్రియ అవసరాన్ని ఆయన వివరించారు. సాంకేతిక అభివృద్ధి నిధి (టిడిఎఫ్) పథకంలోని ముఖ్యాంశాలను పరిశ్రమలకు తగిన రీతిలో వివరించారు. డిఆర్‌డిఒ తమ భారతీయ పరిశ్రమలు తమ మౌలికసదుపాయా పరీక్షా కేంద్రం, డిఆర్‌డిఒ పేటంట్ల వినియోగంపై డిఆర్‌డిఒ విధానం, ప్రక్రియల వివరాలను ఇచ్చారు.

ఎంఎస్‌ఎంఇలు, రక్షణ తయారీ సంస్థల పరిపక్వతను కొలిచేందుకు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసిఐ) సహకారంతో డిఆర్‌డిఒ సిస్టం ఫర్ అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ అసెస్‌మెంట్ అండ్ ర్యాంకింగ్ (ఎస్‌ఎఎంఎఆర్ – ఆధునిక తయారీ మూల్యాంకనం ఒ ర్యాంకింగ్ కోసం విధానం)ని ప్రమాణంగా అభివృద్ధి చేసింది.

ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్‌ఎఎంఎఆర్ గురించి, జియో–ట్యాగింగ్, టైమ్ స్టాంపింగ్ తో డిజిటైజ్డ్ మూల్యాంకనం గురించి విహంగ వీక్షణాన్ని సమర్పించారు. రాయితీ దరలతో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు ఎస్‌ఎఎంఎఆర్ ను డిఆర్‌డిఒ అందిస్తోంది.

ఎంఎస్‌ఎంఇలు ఒ భారీ పరిశ్రమల వాటాదారులతో పాటు స్టార్టప్ వ్యవస్థాపకులు డిఆర్‌డిఒతో పని అనుభవాన్ని గురించి ప్రెజెంటేషన్లు ఇచ్చారు. వర్తమాన ప్రక్రియలు, విధానాలను మెరుగుపరిచేందుకు విలువైన సూచనలను ఇవ్వడమే కాక, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేసేందుకు మార్గాలను గురించి సూచనలు చేశారు.

రక్షణ్య పర్యావరణ వ్యవస్థలోని వాటాదారులందరితో మరింత సమన్విత చర్యల అవసరాన్ని క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల డిజి, డాక్టర్ బిహెచ్‌విఎస్ నారాయణ మూర్తి, ప్రొడక్షన్ కోఆర్డినేషన్ ఒ సర్వీసెస్ ఇంటరాక్షన్ డిజి డాక్టర్ చంద్రికా కౌశిక్ పట్టి చూపారు. ఈ కార్యక్రమానికి డైరెక్టొరేట్ ఆఫ్ క్వాలిటీ, రిలయబిలిటీ ఒ సేఫ్టీ వైస్ అడ్మిర్ రంజిత్ సింగ్ సహా, డిఆర్‌డిఒ డైరెక్టర్లు ఒ శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైన మద్దతును, హామీలను కోరడానికి, ఎదుర్కొంటున్న సవాళ్ళను వ్యక్తం చేయడానికి ఒక అవకాశాన్ని కల్పించడమే కాక బహిరంగ మేధోమథన సెషన్ ఆత్మచింతన్ ఒ మంథన్‌కు ఒక ప్రత్యేక ప్రారంభాన్ని అందించింది.

వ్యాపారాన్ని చేయడం సులభతరం చేసేందుకు, పరిశ్రమకు చేయూతను అందించేందుకు పునర్నిర్వచించిన చట్రాన్ని రూపొందించడానికి చర్చలు జరిగాయి.

# ఈ నెల 31న మంత్రి హరీష్ రావు వరంగల్ పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అదే రోజు భారీ బహిరంగ సభ

హన్మకొండ మే 29: (నేటినిజం ప్రతినిధి): ఈనెల 31వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు వరంగల్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా కాజీపేట హనుమకొండ వరంగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే అదే రోజు భారీ బహిరంగ సభ ఉండే అవకాశం ఉంది. మంత్రి హరీష్ రావు పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, శిక్తా పట్నాయక్ ల తో హనుమకొండ లోని తన క్యాంప్ కార్యాలయం అర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్షించారు. పర్యటన సందర్భంగా చేపట్టనున్న ఆయా కార్యక్రమాల వివరాలు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ప్రభుత్వ ఆదేశించారు. అలాగే ఆరోజు జరిగే వివిధ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు తగువిధంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఐరాస శాంతి పరిరక్షకుల 75వ అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకున్న భారతీయ సైన్యం

న్యూఢిల్లీ, మే 29:భారతసైన్యం 75వ అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సోమవారం న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సైన్యాధ్యక్షుడు) వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, నావికాదళ, వైమానికదళ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఐక్యరాజ్య సమితి ప్రతినిధులతో కలిసి పుష్పగుచ్ఛాలను ఉంచి మరణించిన సహచరులకు నివాళులర్పించారు. ఇదే రోజున 1948లో తొలి ఐరాస శాంతిపరిరక్షక మిషన్ పాలస్తీనాలో యుఎన్ ట్రూస్ సూపర్‌విజన్ ఆర్గనైజేషన్ (యుఎన్‌టిఎస్ఒ– ఐరాస తత్కాల సంధి పర్యవేక్షణ సంస్థ) తన కార్యకలాపాలను ప్రారంభించింది.

ప్రతి ఏడాదీ ఈ రోజున ఐరాస శాంతి పరిరక్షక మిషన్లలో పని చేస్తున్న లేదా సేవ చేస్తున్న స్త్రీ, పురుషుల అంకితభావం, వృత్తినైపుణ్యం, సాహసానికి, శాంతి కోసం తమ ప్రాణాలను అర్పించినవారి జ్ఞాపకాలను గౌరవించడం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు, ఐరాస నివాళులు అర్పిస్తాయి. ఈ ఏడాది ఐరాస శాంతి పరిరక్షకుల దినోత్సవ 75వ వార్షికోత్సవం.

ఐరాస శాంతిపరిరక్షక కార్యకలాపాలకు దోహదం చేయడమే కాక అతి భారీ స్థాయిలో దళాలను మోహరించిన సుసంపన్నమైన వారసత్వాన్ని కలిగి ఉంది. నేటివరకూ శాంతిపరిరక్షక మిషన్లకు, దాదాపు 2,75,000 దళాలను పంపగా, ప్రస్తుతం 12 యుఎన్ మిషన్లలో సుమారు 5900 దళాలు ప్రస్తుతం మోహరించి ఉన్నాయి. భారత సైనిక సిబ్బంది సవాళ్ళతో కూడిన భూభాగాల్లో క్లిష్ట పరిస్థితుల్లో పని చేయడానికి ఐరాస నిబంధలను కాపాడడేందుకు అత్యున్నత త్యాగం చేసే స్థాయిలో తమ ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యం, మానవతా దృక్పథం, సాహసం, పరాక్రమాన్ని ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతికి హామీ ఇచ్చేందుకు 159 మంది భారతీయ సైనికులు అత్యున్నత త్యాగాన్ని చేశారు. ప్రస్తుత మోహరింపు మాత్రమే కాక, భౌతిక శక్తిగా పదాతిదళ బెటాలియన్‌ను, హెలికాప్టర్‌తో కూడిన చిన్న యుద్ధనౌకతో పాటు ఇంజనీర్ కంపెనీనిఒ సిగ్నల్ కంపెనీని ఫోర్స్ ఎనేబ్లర్లుగా (సైన్యానికి సహాయకంగా) ఐరాస ఆదేశానుసారం మోహరిస్తామని ప్రతిజ్ఞ చేసింది. ఐరాస నిబంధనల కింద సంఘర్షణాత్మక ప్రాంతాలలో మహిళా శాంతిపరిరక్షకులను మోహరించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, భారత్ ఫీమేల్ ఎంగేజ్‌మెంట్ టీమ్స్ (ఎఫ్ఇటలు)ను మొనుస్కో యునిస్ఫా (లైబీరియా అనంతరం రెండవ అతిపెద్ద మహిళా కంటింజెంట్)ను మోహరించింది. భారతదేశం యున్డోఫ్ (జఔఆూఈ)లో మహిళా సైనిక పోలీసులను, మహిళా స్టాఫ్ అధికారులు/ సైనిక పరిశీలకులను పలు మిషన్లలో మోహరించింది.

శాంతిపరిరక్షక కార్యకలాపాలకు వినూత్న శిక్షణను ఇచ్చేందుకు న్యూఢిల్లీలో ఐరాస శాంతిపరిరక్షక కార్యకలాపాల కేంద్రం (సియుఎన్‌పికె)ను భారతీయ సైన్యం ఏర్పాటు చేసింది. ప్రతి ఏడాది ఈ కేంద్రం 12,000 దళాలకు శిక్షణను ఇస్తుంది. సంభావ్య శాంతిపరిరక్షకుల, శిక్షకుల కోసం కంటింజెంట్ స్థాయి శిక్షణ నుంచి జాతీయ, అంతర్జాతీయ కోర్సులు నిర్వహించడం వరకు అనేక కార్యకలాపాలను సియుఎన్‌పికె చేపడుతుంది. ఉత్తమ ఆచరణలను పంచుకోవడంలో భాగంగా విదేశీ ప్రతినిధులకు ఆతిథ్యమిస్తుంది. ఐరాస శాంతి పరిరక్షక శిక్షణ రంగంలో సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగంగా స్నేహపూర్వక విదేశీ దేశాలకు క్రమం తప్పకుండా చర శిక్షణ బృందాలను కేంద్రం పంపుతుంది. ఈ సంస్థ రెండు దశాబ్దాలలో ఉత్తమ కేంద్రంగా, అనుభవాలకు, ఉత్తమ ఆచరణలకు కోశాగారంగా పరిణామం చెందింది.

ఐక్యరాజ్య సమితి మిషన్లలో భారతీయ సైనికుల కార్యాచరణ సామర్థ్యాన్ని, స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు, భారతీయ సైన్యం అత్యాధునిక పరికరాలు, వాహనాలను మోహరించింది. ఈ వాహనాలు, పరికరాలు భారత్‌లో తయారు చేసినవే కాక, మిషన్ ప్రాంతాలలో క్లిష్టతరమైన భౌగోళిక ప్రాంతాల, వాతావరణ, కార్యాచరణ పరిస్థితులలో అస్థిరతలను విజయవంతంగా తట్టుకుని నిలబడ్డాయి.

ఐక్యరాజ్య సమితి, ఆతిథ్య దేశాలు, భాగస్వామ్య దేశాల సామర్థ్యాల అభివృద్ధిలో భారతదేశంముందంజలో ఉంది.

చురుకైన, సరళమైన యూనిట్లను, శాంతిపరిరక్షకుల శిక్షణ, లాజిస్టిక్ మద్దతు, జెండర్ సమానత్వాన్ని పెంచడం, సాంకేతికత విస్తరింపులకు సహకరించడం ద్వారా ఐరాస చొరవలకు మద్దతు అందించేందుకు ఇది ఎప్పుడూ కృషి చేసింది. శిక్షన మౌలికసదుపాయాల అభివృద్ధి, పౌర – సైనిక సహకారం (సిఎంఐసి) కార్యకలాపాలను అందించడం ద్వారా ఆతిథ్య దేశ సామర్థ్య అభివృద్ధికి భారతదేశం క్రియాశీలను మద్దతును అందించడాన్ని కొనసాగిస్తోంది.

# పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు

## –జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతల చర్చలు



న్యూ డిల్లీ మే 29 మ(ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాం ను ఢిల్లీలో లో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, కర్రి వేణుమాధవ్, డాక్టర్ పద్మలత, పరుశురాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య, మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చి 75 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదు అని సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వలన అన్యాయం కాదాయని జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 45 లక్షల 50 వేల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు ? విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఐ.ఐ.టి – ఐ.ఐ.యం – నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు – చేతివృత్తులు దెబ్బతిన్నాయి. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన ఖష్ట్ర.ఆ స్కాలర్స్ అందరికీ స్టైఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చారు .

# గంజాయి స్మగ్లింగ్.. ఒకరు అరెస్టు.. ఇద్దరు పరారీ



వరంగల్, మే 29:గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నిందితుడిని టాస్క్ ఫోర్స్, ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ గంజాయి స్మగ్లర్ నుండి పోలీసులు 24లక్షల రూపాయల విలులైన 120 కిలోల గంజాయి, ఒక కారు, ఒక సెల్ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ? ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన చెక్క కుమారస్వామి (38), జీవనోపాధికై కారును కొనుగోలు చేసి కిరాయిలకు కారును నడివించి డబ్బును సంపాదించేవాడు. నిందితుడు కారు ద్వారా వచ్చే అదాయం సరిపోకపోవడంతో పాటు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు గత ఎనిమిది సంవత్సరాలుగా ఒడిషా రాష్ట్రంలోని కలిమెల ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి దానిని పెద్ద మొత్తానికి ఇతర రాష్ట్రాల్లో విక్రయించేవాడు. నిందితుడు పలుమార్లు ఒడిషా నుండి హైదరాబాద్ కు కూడా గంజాయిని కారులో తరలించాడు. నిందితుడు గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడే సమయంలో పలుమార్లు పోలీసులకు చిక్కడంతో పోలీసులు నిందితుడిని జైలుకు కూడా తరలించడం జరిగింది. నిందితుడు మహారాష్ట్ర పూణేలోని ఎరవడా జైలులో 30నెలల పాటు శిక్షను అనుభవించాడు.

అనంతరం జైలు నుండి విడుదలైనా తనలో ఎలాంటి మార్పు రాకపోకపోగా.. తిరిగి మరోమారు గంజాయి స్మగ్లింగ్ కు సిద్ధపడ్డాడు. ఇందుకోసం నిందితుడు ఆదివారం రోజున ప్రస్తుతం పరారీలో వున్న మరో నిందితుడు ఒడిషా రాష్ట్రానికి చెందిన గణేష్ అలియాస్ గన్ను వద్ద 120 కిలోల గంజాయిని కొనుగొలు చేసి వాటని రెండు కిలోల చొప్పున ప్యాకెట్లలో మార్చి తన కారులో రహస్యంగా భద్రపర్చి మరో నిందితుడు దుప్పటి మోహన్ అలియాస్ చింటూ సహకారంతో గంజాయిని ఏటూరునాగారం, వరంగల్, హైదరాబాద్ కు తరలిస్తున్నట్లుగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన సమచారంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆత్మకూరు పోలీసులతో కలసి ఈ ఉదయం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువు ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమానాస్పదంగా వస్తున్న కారును పోలీసులు అపి తనిఖీ చేసే క్రమంలో కారు డ్రైవర్ దుప్పటి మోహన్ తప్పించుకపోగా.. ప్రధాన నిందితుడు చెక్క కుమారస్వామి తప్పించుకునే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకొని నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కారును తనిఖీ చేయగా.. కారులో గంజాయి గుర్తించిన పోలీసులు నిందితుడితో పాటు కారు గంజాయిని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. నిందితుడు చెక్క కుమార స్వామిపై గతంలో మహబూబాబాద్ ములుగు జిల్లాలతో పాటు, మహారాష్ట్రలో కేసులు నమోదయ్యాయి. ఈ గంజాయి స్మగ్లర్ ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్సు ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, ఎస్.ఐలు శరత్ కుమార్, లవన్ కుమార్, నిస్సార్ పాషా, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్ళు సురేష్, ప్రభాకర్, మహ్మద్ పాషా, శ్యాం, కరుణాకర్, రాజు, శ్రావణ్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఐరాస శాంతిపరిరక్షకుల 75వ అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకున్న భారతీయ సైన్యం



న్యూఢిల్లీ, మే 29:భారతసైన్యం 75వ అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సోమవారం న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సైన్యాధ్యక్షుడు) వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, నావికాదళ, వైమానికదళ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఐక్యరాజ్య సమితి ప్రతినిధులతో కలిసి పుష్పగుచ్ఛాలను ఉంచి మరణించిన సహచరులకు నివాళులర్పించారు. ఇదే రోజున 1948లో తొలి ఐరాస శాంతిపరిరక్షక మిషన్ పాలస్తీనాలో యుఎన్ ట్రూస్ సూపర్‌విజన్ ఆర్గనైజేషన్ (యుఎన్‌టిఎస్ఒ– ఐరాస తత్కాల సంధి పర్యవేక్షణ సంస్థ) తన కార్యకలాపాలను ప్రారంభించింది.

ప్రతి ఏడాదీ ఈ రోజున ఐరాస శాంతి పరిరక్షక మిషన్లలో పని చేస్తున్న లేదా సేవ చేస్తున్న స్త్రీ, పురుషుల అంకితభావం, వృత్తినైపుణ్యం, సాహసానికి, శాంతి కోసం తమ ప్రాణాలను అర్పించినవారి జ్ఞాపకాలను గౌరవించడం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు, ఐరాస నివాళులు అర్పిసాయి. ఈ ఏడాది ఐరాస శాంతి పరిరక్షకుల దినోత్సవ 75వ వార్షికోత్సవం.

ఐరాస శాంతిపరిరక్షక కార్యకలాపాలకు దోహదం చేయడమే కాక అతి భారీ స్థాయిలో దళాలను మోహరించిన సుసంపన్నమైన వారసత్వాన్ని కలిగి ఉంది. నేటివరకూ శాంతిపరిరక్షక మిషన్లకు, దాదాపు 2,75,000 దళాలను పంపగా, ప్రస్తుతం 12 యుఎన్ మిషన్లలో సుమారు 5900 దళాలు ప్రస్తుతం మోహరించి ఉన్నాయి.

భారత సైనిక సిబ్బంది సవాళ్ళతో కూడిన భూభాగాల్లో క్లిష్ట పరిస్థితుల్లో పని చేయడానికి ఐరాస నిబంధలను కాపాడడేందుకు అత్యున్నత త్యాగం చేసే స్థాయిలో తమ ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యం, మానవతా దృక్పథం, సాహసం, పరాక్రమాన్ని ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతికి హామీ ఇచ్చేందుకు 159 మంది భారతీయ సైనికులు అత్యున్నత త్యాగాన్ని చేశారు. ప్రస్తుత మోహరింపు మాత్రమే కాక, భౌతిక శక్తిగా పదాతిదళ బెటాలియన్‌ను, హెలికాప్టర్‌తో కూడిన చిన్న యుద్ధనౌకతో పాటు ఇంజనీర్ కంపెనీనిఒ సిగ్నల్ కంపెనీని ఫోర్స్ ఎనేబ్లర్లుగా (సైన్యానికి సహాయకంగా) ఐరాస ఆదేశానుసారం మోహరిస్తామని ప్రతిజ్ఞ చేసింది.

ఐరాస నిబంధనల కింద సంఘర్షణాత్మక ప్రాంతాలలో మహిళా శాంతిపరిరక్షకులను మోహరించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, భారత్ ఫీమేల్ ఎంగేజ్‌మెంట్ టీమ్స్ ను మొనుస్కో , యునిస్ఫా (లైబీరియా అనంతరం రెండవ అతిపెద్ద మహిళా కంటింజెంట్)ను మోహరించింది. భారతదేశం యున్డోఫ్ (జఔఆూఈ)లో మహిళా సైనిక పోలీసులను, మహిళా స్టాఫ్ అధికారులు/ సైనిక పరిశీలకులను పలు మిషన్లలో మోహరించింది. శాంతిపరిరక్షక కార్యకలాపాలకు వినూత్న శిక్షణను ఇచ్చేందుకు న్యూఢిల్లీలో ఐరాస శాంతిపరిరక్షక కార్యకలాపాల కేంద్రం (సియుఎన్‌వికె)ను భారతీయ సైన్యం ఏర్పాటు చేసింది. ప్రతి ఏడాది ఈ కేంద్రం 12,000 దళాలకు శిక్షణను ఇస్తుంది. సంభావ్య శాంతిపరిరక్షకుల, శిక్షకుల కోసం కంటింజెంట్ స్థాయి శిక్షణ నుంచి జాతీయ, అంతర్జాతీయ కోర్సులు నిర్వహించడం వరకు అనేక కార్యకలాపాలను సియుఎన్‌పికె చేపడుతుంది. ఉత్తమ ఆచరణలను పంచుకోవడంలో భాగంగా విదేశీ ప్రతినిధులకు ఆతిథ్యమిస్తుంది. ఐరాస శాంతి పరిరక్షక శిక్షణ రంగంలో సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగంగా స్నేహపూర్వక విదేశీ దేశాలకు క్రమం తప్పకుండా చర శిక్షణ బృందాలను కేంద్రం పంపుతుంది. ఈ సంస్థ రెండు దశాబ్దాలలో ఉత్తమ కేంద్రంగా, అనుభవాలకు, ఉత్తమ ఆచరణలకు కోశాగారంగా పరిణామం చెందింది.

ఐక్యరాజ్య సమితి మిషన్లలో భారతీయ సైనికుల కార్యాచరణ సామర్థ్యాన్ని, స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు, భారతీయ సైన్యం అత్యాధునిక పరికరాలు, వాహనాలను మోహరించింది. ఈ వాహనాలు, పరికరాలు భారత్‌లో తయారు చేసినవే కాక, మిషన్ ప్రాంతాలలో క్లిష్టతరమైన భౌగోళిక ప్రాంతాల, వాతావరణ, కార్యాచరణ పరిస్థితుల లో అస్థిరతలను విజయవంతంగా తట్టుకుని నిలబడ్డాయి. ఐక్యరాజ్య సమితి, ఆతిథ్య దేశా లు, భాగస్వామ్య దేశాల సామర్థ్యాల అభివృద్ధిలో భారతదే శంముందంజలో ఉంది. చురుకైన, సరళమైన యూనిట్లను, శాంతిపరిరక్షకుల శిక్షణ, లాజిస్టిక్ మద్దతు, జెండర్ సమానత్వాన్ని పెంచడం, సాంకేతికత విస్తరింపులకు సహకరించడం ద్వారా ఐరాస చొరవలకు మద్దతు అందించేందుకు ఇది ఎప్పుడూ కృషి చేసింది. శిక్షన మౌలికసదుపాయాల అభివృద్ధి, పౌర – సైనిక సహకారం (సిఎంఐసి) కార్యకలాపాలను అందించడం ద్వారా ఆతిథ్య దేశ సామర్థ్య అభివృద్ధికి భారతదేశం క్రియాశీలను మద్దతును అందించడాన్ని కొనసాగిస్తోంది.

# పొంగులేటి , జూపల్లి బిజెపిలో చేరే అవకాశాలు తక్కువ - ఈటల

హైదరాబాద్, మే 29: భారత్ రాష్ట్ర సమితి (భారాస) బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు భాజపాలో చేరడం కష్టమేనని బిజెపి రాష్ట్ర చేరికల కమిటీ ఛైర్మన్ ,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. .హైదరాబాద్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ,. వారిద్దరూ భాజపాలో చేరడం కష్టమే అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. "ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉంది. బిజెపి లేదు. పొంగులేటి, జూపల్లితో నేను రోజూ మాట్లాడుతున్నాను. వారే నాకు రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులున్నాయి. ఇప్పటివరకు వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరకుండా మాత్రమే ఆపగలిగాను" అని ఈటల అన్నారు. దీంతో పొంగులేటి, జూపల్లి ఇద్దరూ కూడా కాంగ్రెస్ లో చేరనున్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చినట్లయింది..

# దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం.. బాల్క సుమన్



కరీంనగర్, మే 29:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను మంచిర్యాల జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా, నస్పూర్ లోని సీసీసీ గెస్ట్ హౌస్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు, జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనకు సంబంధించి జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన బాల్క సుమన్ మాట్లాడుతూ? దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొననున్నారని తెలిపారు. ఇందుకుగాను జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తుందన్నారు. జూన్ 9వ తేదీన మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్, భారత రాష్ట్ర సమితి కార్యాలయం భవనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్, దుర్గం చిన్నయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల ఘాట్ రోడ్డులో టెంపో బోల్తా - 13 మందికి గాయాలు

తిరుపతి, మే 29: శ్రీవారిని దర్శించుకొని మొదటి ఘాట్ రోడ్డులో కిందికి దిగుతుండగా ఆరో మలుపు వద్ద టెంపో వాహనం రోడ్డు పక్కన ఉన్న రక్షణ గోడను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 13మంది భక్తులు గాయపడ్డారు. ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన భక్తులను ప్రభుత్వ రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన భక్తులకు మెరుగైన చికిత్స అందించాలని టిటిడి ఈవో ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. జేఈవో వీరబ్రహ్మం క్షతగాత్రులను రుయా నుంచి బర్డ్ హాస్పిటల్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఘాట్ రోడ్డులో ఇటీవల వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఈవో ధర్మారెడ్డి విజిలెన్స్ అధికారులను ఆదేశించారు.

# "ఫిరంగిదళం" పుస్తకావిష్కరణ



తెలంగాణ చరిత్రను, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, తెలంగాణ జాతి వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్ , యువజన, క్రీడా, సాంస్కృతిక, పురావస్తు, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మే 29 న సురవరం జయంతిని పురస్కరించుకుని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ కవి డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ రచించిన "ఫిరంగిదళం" మొగ్గలు కవితాసంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష కనుమరుగైపోతున్న సందర్భంలో సురవరం తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆనాడే 354 మంది కవులతో గోల్కొండ కవుల సంచికను వెలువరించారన్నారు. ఆంధ్రుల సాంఘీక చరిత్రను రచించి మనదైన అసలైన చరిత్రను లోకానికి తెలియజేసిన గొప్ప చరిత్రకారుడన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఆనాడే ప్రశ్నించిన గొప్ప విప్లవకారుడన్నారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని రచించిన భీంపల్లి శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.సి. నర్సింహులు, ప్రముఖ కవి కె.లక్ష్మణ్ గౌడ్, టీ.ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, వైస్ చైర్మన్ పోతుల గిఇధర్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రఘురాం రెడ్డి, లయన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్‌యాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు : మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, మే 29:। హజ్‌యాత్రకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. హైదరాబాద్ హజ్ కమిటీ భవనంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్‌యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్ పోర్ట్, రవాణా, పోలీసులు, జీహెచ్‌ఎంసీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం అన్ని వసతులు సమకూర్చినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. హజ్‌హౌస్‌లో అవసరమైన సౌకర్యాలను పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. హైదరాబాద్ నుంచి వివిద శాఖల సహకారంతో ప్రత్యేక విమాన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాత్రికుల వసతి, బస, విమానాల టికెట్ బుకింగ్, బోర్డింగ్ సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ హజ్‌హౌస్‌లో పాసులు, సామాను స్క్రీనింగ్, సామగ్రి చెక్‌ఇన్, మెడికల్, టీకా వంటివి ఏర్పాటు చేశారని చెప్పారు.

శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రత్యేక టెర్మినల్ సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. యాత్రికుల కోసం డయాస్, సిట్టింగ్ ఏర్పాట్లు, బస్ పాయింట్లు దిగడం, సామాగ్రి స్క్రీనింగ్, చెక్ ఇన్ కౌంటర్లు, మొదలైనవి హజ్‌హౌస్‌లో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దాదాపు 7వేల మంది హైదరాబాద్ నుంచి హజ్‌యాత్రకు వెళ్లనున్నారని పేర్కొన్నారు. జూన్ 5 నుంచి నుంచి హజ్ చార్టర్ విమానాలు నడుపుతారని, యాత్రికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాత్రికుల కోసం విస్తారా ఎయిర్‌లైన్స్ హజ్‌హౌస్‌కు రిపోర్ట్ చేస్తారని తెలిపారు. ఆన్‌లైన్ ఈ-బుకింగ్ సిస్టమ్, మాన్యువల్ బుకింగ్ సిస్టమ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ సలీం, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ మసిఉల్లాఖాన్, మైనార్టీ కార్పోరేషన్ ఉన్నతాధికారి షఫీ ఉల్లాఖాన్, వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లోని ప్రయివేటు ఆస్పత్రుల్లో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు

## లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న 18 మందిని అరెస్టు

వరంగల్ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: వరంగల్‌లోని పలు ప్రయివేటు ఆస్పత్రుల్లో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా ఆస్పత్రులపై పోలీసులకు పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆయా ఆస్పత్రులపై నిఘా పెట్టిన పోలీసులు.. లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న 18 మందిని అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. వీరి నుంచి 18 సెల్‌ఫోన్లు, రూ. 73 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న లోటస్ ఆస్పత్రి యజమాని, వైద్యులను అరెస్టు చేశామని సీపీ పేర్కొన్నారు. నర్సంపేట కేంద్రంగా పెద్ద ఎత్తున దందా జరుగుతోందన్నారు. ఆయుర్వేద వైద్యులు కూడా గర్భస్రావాలు చేస్తున్నారని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వైద్యులు, సిబ్బంది అందరినీ పట్టుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే వైద్య శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



గర్భస్రావాల కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 30 వేలు వసూలు చేస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందని సీపీ పేర్కొన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వేముల ప్రవీణ్, వేముల సంధ్యారాణి, డాక్టర్ బాల్నె పార్థు, డాక్టర్ మోరం అరవింద, డాక్టర్ మోరం శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ బాల్నె పూర్ణిమ, వార్ని ప్రదీప్ రెడ్డి, కైత రాజు, కల్లా అర్జున్, డి ప్రణయ్ బాబు, కీర్తి మోహన్, బాల్నె అశలత, కొంగర రేణుక, భూక్యా అనిల్, చెంగెల్లి జగన్, గన్నారపు శ్రీలత, బండి నాగరాజు, కాసిరాజు దిలీప్ ఉన్నారు. మరికొద్దివంది నిందితులు పరారీలో వున్నారు.

# అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, మే 29:ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, దర్దేపల్లి-కొండాపూర్ గ్రామాల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి అభివృద్ధికి ఎంతైనా ఖర్చు చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.150కోట్లకుపైగా ఖర్చు చేశామని, మరో రూ.100కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.100కోట్లు ఖర్చు చేస్తానన్నారు. త్వరలో పాలకుర్తిలో డిగ్రీ కాలేజీని ప్రారంభిస్తామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పాలకుర్తి అభివృద్ధి చెందుతోందని, కేసీఆర్ హయాంలోనే పురాతన ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు కుట్రలు కుంటున్నాయని, వాటిని ప్రజలు గుర్తించాలన్నారు. గతానికి, ప్రస్తుతం



జరిగిన అభివృద్ధిని విశ్లేషించుకోవాలని, విమర్శలు తప్పికొట్టి సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలన్నారు. బీసీ కులవృత్తులు చేసుకునే వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, త్వరలోనే అర్హులను గుర్తించి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు అవసరం ఉందని, నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు.

కార్యకర్తలు, ప్రజలే తన బలం, బలగమన్న మంత్రి.. కష్ట సుఖాల్లో అందరికీ అండగా ఉంటానన్నారు. సీఎం కేసీఆర్ పథకాలు, అభివృద్ధిని చూసి రాష్ట్రాలు తెలంగాణ వైపే చూస్తున్నాయని, మనమంతా కేసీఆర్‌ను ఆశీర్వదించి.. బీఆర్ఎస్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మంత్రి పోచమ్మ దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఓ దాత ఇచ్చిన విరాళానికి తోడుగా తన వంతు సాయం అందిస్తానని ప్రకటించారు. అలాగే పాలకుర్తిలో గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికుల 11వేతన ఒప్పందంలో కార్మికులను మోసం చేసిన జాతీయ సంఘాలు.. ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాధ్



గోదావరిఖని, మే 29:కలకత్తాలో జరిగిన 11వ వేజ్ బోర్డు చర్చల్లో వేజ్ బోర్డు జాతీయ కార్మిక సంఘాల పాత్ర కార్మికులకు అన్యాయం చేసే విదంగా ఉందని ఐ.ఎఫ్.టీ.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాథ్, రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వేతన ఒప్పందంలో మూల వేతనం 20శాతం ఉంటే ఈ వేతన ఒప్పందంలో 19శాతం చేయడం హాస్యాపాదంగా ఉందన్నారు. అలవెన్స్, ఇంటి అద్దె, అండర్ గ్రౌండ్ అలవెన్సులలో పెంపుదల కేవలం ఒక శాతం నుంచి మూడు శాతం లోబడే ఉన్నాయని గత వేతన ఒప్పందం నుండి ఇప్పటి వరకు దేశంలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందన్నారు. వేజ్ బోర్డు జాతీయ సంఘాలు, బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వము అలాంటి చర్యలు తీసుకోకపోగా బొగ్గు గని కార్మికులను అవమానపరిచే విధంగా కేవలం మూడు శాతానికి లోబడి పెంపదల చేయడం దుర్మార్గం అని ఆరోపించారు. ఎంతో సాధిస్తావని, పెంపుదల మాతోనే సాధ్యమని, పోరాటాల చరిత్ర మాకే ఉన్నదని ఊదర గొట్టిన సంఘాలు మూడు శాతం లోబడి పెంపుపై కార్మిక వర్గానికి సమాధానమివ్వాలని డిమాండ్ చేసారు. గత అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు సైతం వేతన ఒప్పందాన్ని వర్తింపజేయాలని డిమాండ్ ను వినిపిస్తున్నప్పటికిని వేజ్ బోర్డు సంఘాలు మాత్రం కనీసం చర్చను కూడా లేవలెత్తలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులంతా వేజుబోర్డు సంఘాలను నిలదీయాలని కార్మిక వర్గానికి ఐ.ఎఫ్.టీ.యు పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎల్.బి.కె.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈ. రామకృష్ణ. ప్రసాద్ సంపత్, ఐలయ్య. వెంకన్న. ముత్తయ్య. బాణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల పేర్లు చెప్పుకొని అక్రమంగా ఆశ్రమాలు

## -దాతల దగ్గర నుండి డబ్బులు వసూలు

## -బోగస్ ఆర్గనైజేషన్ లైసెన్స్ రద్దు చేయాలి: మట్ట జయంతి గౌడ్ డిమాండ్

హైదరాబాద్ మే 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అనాధ పిల్లల పేర్లు చెప్పుకొని కొన్ని ఆశ్రమాలు అక్రమంగా నడుపుతున్నారు, అక్కడ పది పిల్లలు ఆశ్రమంలో ఉంటే 50.60 మంది పిల్లలు మా దగ్గర ఉన్నారని చెప్పి దాతల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, మోసం చేసే వాళ్ళకి ఇదొక దందాల మారిపోయిందని బిసి మహిళా నాయకురాలు మట్ట జయంతి గౌడ్ పేర్కొన్నారు. చిన్నపిల్లలతో పాటు పెద్ద వయసు ఉన్న వాళ్ళని కూడా ఓల్డేజ్ హోం పేరుతో వాళ్ల పైన కూడా డబ్బులు దోచుకుంటున్నారు దొంగల్లాగా ఇలాంటి వారి ఆర్గనైజేషన్ ఎక్కడైతే ఉన్నాయో అలాంటి వాటిని గుర్తించి లైసెన్స్ రద్దు చేయాలని జయంతి డిమాండ్ చేసారు. ప్రభుత్వమే ఇలాంటి వాళ్లకి ప్రత్యేకంగా కొత్త ఆశ్రమాలతో పాటు హాస్టల్స్ కూడా కట్టించాలన్నారు. పిల్లల పేర్లు పెద్ద వాళ్ల పేర్లు చెప్పుకొని డబ్బులు వసూలు చేసే వీళ్ళ పైన క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఇలాంటి వాళ్ళని క్షమించాల్సిన అవసరం లేదని, వాళ్లు బ్రతకడం కోసం వేరే వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. వెంటనే ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని దీనికి సంబంధించినటువంటి అధికారులకి ఈ యొక్క ఆర్గనైజేషన్ల లైసెన్స్ రద్దు చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రభుత్వమే ఇలాంటి వాళ్ల గురించి ఆలోచించి కొత్త నిర్ణయం తీసుకోవాలన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యాన్ని త్వరత్వరగా దింపుకోవాలి

మెదక్, మే 29 ... రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా మిల్లులకు వచ్చే ధాన్యాన్ని త్వరత్వరగా దించుకోవలదినదిగా అదనపు కలెక్టర్ రమేష్ మిల్లర్లకు సూచించారు. ఆదివారం జరిగిన దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంపై సమీక్షించవలసినదిగా రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ను ఆదేశించిన మేరకు సోమవారం జిల్లాకు వచ్చిన ధాన్యం సేకరణ జనరల్ మేనేజర్ రాజి రెడ్డి తో కలిసి తన ఛాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు ధాన్యం తరలించుటకు అనుమతి వచ్చినందున మిల్లులకు వచ్చే ధాన్యాన్ని త్వరగా దించుకోవలసినదిగా కోరారు. జిల్లాలో ఇంకా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని అన్నారు. వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో నాలుగైదు రోజులల్లో ధాన్యం శీఘ్రంగా దించుకొని ట్రక్ షీట్ అందించాలని, తద్వారా రైతులకు కూడా త్వరితగతిన డబ్బులు వారి ఖాతాలో జమచేయుటకు వీలుంటుందని అన్నారు. కాగా ఇతర జిల్లాలకు ధాన్యం తరలింపబడుతున్నందున అందుకనుగుణంగా మిల్లులకు బాయిల్డ్ రైస్ కేటాయింపులు పెంచాలని రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు చంద్ర పాల్ కోరగా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి : మంత్రి నిరంజన్‌రెడ్డి



నాగర్‌కర్నూల్, మే 29:నాగర్‌కర్నూల్ జిల్లాలో జూన్ 6న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ విస్తృత కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్య లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామన్నారు. ఆరునెలల కార్యాచరణ రూపొందించుకొని బీఆర్ఎస్ తడాఖా చూపించాలన్నారు. మౌనం వీడాలన్నారు. నీటి కరువు, కరెంటు సమస్యలు తీరాయని, మిగతా పనులు నడుస్తున్నాయన్నారు.

నాడు నాగర్ కర్నూల్ జిల్లాగా ఉండేదని, మళ్లీ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక నాగర్‌కర్నూల్‌ను జిల్లా చేశారన్నారు. గతంలో డిగ్రీ కాలేజీ లేదని, పాలెం సుబ్బయ్య డిగ్రీ కాలేజీని తెప్పించారని.. ప్రస్తుతం అగ్రికల్చర్ కాలేజీ, మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు గులాబీ కండువాలు వేసుకొని ఎన్నికల ప్రచారం తరహాలో ఇంటింటికీ తిరగాలని.. ఊరూరా కదలాలన్నారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీ నుంచి 50వేల మంది రావాలని, నాకంటే పది ఓట్లు ఎక్కువ వస్తే మర్రికి మొదటి మిఠాయి తానే తినిపిస్తానన్నారు. నియోజకవర్గంలో 43వేలమందికి పింఛన్లు, 85వేల మందికి రైతుబంధు ఇస్తున్నామన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. 3న జరిగే రైతు దినోత్సవంలో క్లస్టర్ పరిధిలోని రైతులను కదిలించాలన్నారు.

# సాధారణ జీర్ణ సమస్యలను నివారించడానికి పిల్లల పేగులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులను కోరుతున్న శిశువైద్యులు

హైదరాబాద్, మే 29: ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం మనందరికీ మన పేగులు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఒక సున్నితమైన రిమైండర్‌గా వస్తుంది. సాధారణ జీర్ణ సమస్యలను నివారించడానికి తల్లిదండ్రులు తమ పిల్లల పేగు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని శిశువైద్యులు కోరుతున్నారు. పిల్లలలో సాధారణంగా కనిపించే పేగు సమస్యలు మలబద్ధకం, హైపర్ ఏసిడిటీ మరియు డైయేరియా . మలబద్ధకం 30% మంది పిల్లలను ప్రభావితం చేస్తుంది ‡1ß. ఇది పిల్లలలో కడుపు నొప్పికి అత్యంత సాధారణ కారణం మరియు తరచుగా నిర్లక్ష్యం చేయబడుతుంది. భారతదేశంలోని 22-25% మంది శిశువులను హైపర్ ఏసిడీటీ ప్రభావితం చేస్తుంది ‡2ß. భారతదేశంలో ప్రతి సంవత్సరం 300,000 మంది ఐదేళ్లలోపు పిల్లలను అతిసారం చంపుతుంది. ‡3ß సంపూర్ణ ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో పేగులు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఓమేగాక్లినిక్స్, హైదరా బాద్, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కె పవన్ కుమార్ మాట్లాడుతూ "రోగనిరోధక, జీవక్రియ మరియు నరాల ప్రవర్తనా లక్షణాలతో సహా మానవ ఆరోగ్యంలో పేగులలో సూక్ష్మజీవులు కీలకమైనవి. అందువల్ల,



మన మరియు మన పిల్లల పేగుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు, మన జీర్ణ రుగ్మతల కోసం మనం తీసుకునే మందుల గురించి జాగ్రత్తగా ఉండాలి. యాంటీబయాటిక్స్ యొక్క అనవసరమైన లేదా అధిక వినియోగానికి దూరంగా ఉండాలి ఎందుకంటే ఇవి జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను చంపుతాయి మరియు వాటిని తిరిగి నింపడానికి 60 సంవత్సరాలు పడుతుంది. రోటా వైరస్ మరియు మిజిల్స్ వ్యాక్సిన్‌లతో సహ పిల్లలకు సరిగ్గా టీకాలు వేయడం కూడా చాలా ముఖ్యం. ఇది డయేరియాను నివారించడంలో బాగా సహాయపడుతుంది. జీర్ణ సంబంధ సమస్యల యొక్క ఏవైనా లక్షణాలను గమనించినప్పుడు లేదా టీకాకు సంబంధించిన సమాచారం కోసం, చిన్న పిల్లల డాక్టర్ ను సంప్రదించటం అవసరం. ట్రిలియన్ల బాక్టీరియా మన గట్ లోపల నివసిస్తుంది. బాక్టీరియా చెడు రకం మాత్రమే అని భావించే వారు , మరో సారి ఆలోచించండి! మన ప్రేగులలో, మన ఆరోగ్యానికి, ముఖ్యంగా మన అభివృద్ధి చెందుతున్న పిల్లలకు చాలా ముఖ్యమైన పర్యావరణ వ్యవస్థను బ్యాక్టీరియా వృద్ధి చేస్తుంది. అసౌకర్య జీర్ణక్రియ, కడుపు నొప్పులు, పోషకాలను సరిగా గ్రహించకపోవడం, బలహీనమైన రోగనిరోధక శక్తి మరియు నిద్ర, మూడ్ హెచ్చుతగ్గులు మరియు అలసట వంటివి పేగు అనారోగ్యం యొక్క లక్షణాలు. పిల్లల ఆహారంలో ఎక్కువ ఫైబర్ ఉండేలా చూడటం తో సహా వారికి తల్లిపాలు ఇవ్వడం, కొవ్వు పదార్థాలను తగ్గించడం మరియు ప్రోబయోటిక్‌లను ఎంచుకోవడం వంటి అనేక మార్గాలు పిల్లల పేగు ఆరోగ్యాన్ని పెంచడానికి ఉన్నాయి. తగినంత నీరు తీసుకోవడం మరియు బయటికి వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహించడం వంటివి వారి పేగు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తమ పిల్లల పేగు ఆరోగ్యంపై పెట్టుబడి పెడతామని ప్రతిజ్ఞ చేయడం అవసరం.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, మే 29: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాలపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా అధికారులతో నిర్మల్ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. గ్రామాలు, నియోజకవర్గాలు, జిల్లా వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజాప్రతినిధులందరూ సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను వేడుకగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను 21 రోజులపాటు ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. దశాబ్ది ఉత్సవాలు ఊరువాడలా జరగాలని, ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, ఆయా గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గ్రామగ్రామాన సభలు పెట్టాలని, ఆయా గ్రామ సభల సందర్భంగా ప్రగతి నివేదికలు చదివి ప్రజలకు వినిపించాలని కోరారు. గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలు చర్చించుకునేలా ప్రదర్శనలు జరగాలని చెప్పారు.

# చాంపియన్ల పట్ల పోలీసుల తీరు సిగ్గుచేటు : మమతా బెనర్జీ

న్యూఢిల్లీ, మే 29: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద టాప్ రెజ్లర్లు నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. వీరి ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందిచకపోగా.. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో రెజ్లర్లు ఆదివారం కొత్త పార్లమెంటు భవనం వైపు ర్యాలీగా వెళ్తుండగా ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, భజరంగ్ పునియాతో పాటు ఇతర ఆందోళనకారులను నిర్బంధించి పోలీస్ స్టేషన్లకు తరలించి, రెజ్లర్లపైనే కేసులు నమోదుచేశారు.

ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. రెజ్లర్ల పట్ల పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. 'సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ సహా ఇతర రెజ్లర్ల పట్ల ఢిల్లీ పోలీసులు అసభ్యకరంగా ప్రవర్తించిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. వారిని వెంటనే విడుదల చేయాలి. మన చాంపియన్ల పట్ల ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు. రెజ్లర్లకు అండగా నిలుస్తాను' అని పేర్కొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.